ప్రజాశక్తి

బుధవారం 4 జూన్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

స్థానిక కార్మికులకు దక్కని ప్రాధాన్యం

నిర్మాణ కంపెనీ ప్రతినిధులతో సమావేశం అయిన డిఎస్‌పి

- రాజధాని నిర్మాణంలో ఇతర రాష్ట్రాల కార్మికులకే పెద్దపీట
- కంపెనీలను నియంత్రించలేని సిఆర్‌డిఎ
- కార్మికులకు భద్రతకు కంపెనీలతో డిఎస్‌సి సమావేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజధాని అమరావతిలో పునర్ నిర్మాణ పనుల్లో స్థానిక కార్మికులకు ప్రాధాన్యం దక్కడం లేదు. నిర్మాణ కంపెనీలన్నీ ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులకు ప్రాధాన్యమిస్తున్నాయి. ఆయా కంపెనీలు ఒడిసా, చత్తీస్‌ఘడ్, తెలంగాణ, బీహార్ నుంచి కార్మికులను రాజధానికి తెచ్చాయి. రాజధానిలో భారీ ఎత్తున నిర్మాణాలను చేపడుతున్న సిఆర్‌డిఎ స్థానిక కార్మికులకు పనులు కల్పించాలని కంపెనీలపై తగిన వత్తిడి కూడా తీసుకురాలేకపోయింది.

రాజధాని నిర్మాణం కోసం 29 గ్రామాల్లోని వ్యవసాయ భూములన్నీ భూ సమీకరణ ద్వారా తీసుకున్న సిఆర్‌డిఎ 2016లో భూమి లేని నిరుపేదలకు రూ.2500 పింఛను ఇచ్చి సరిపెట్టారు. దాదాపు 22 వేల కుటుంబాల వారు పింఛన్లు పొందారు. గత 10 ఏళ్లలో వేర్వేరు కారణాల వల్ల ఈ సంఖ్య 17 వేలకు తగ్గింది. గత ఎన్నికల ముందు వైసిపి ప్రభుత్వం ఈ పింఛను మొత్తాన్ని రూ.2500 నుంచి రూ.5 వేలకు పెంచింది. ప్రస్తుతం 17 వేల మందికి రూ.5 వేల పింఛను చొప్పున ఇస్తున్నారు. భూమి లేని నిరుపేద కుటుంబాలు చేసేందుకు పనులు లేక ఉపాధి కోసం నిత్యం విజయవాడ, గుంటూరు, తెనాలి తదితర ప్రాంతాలకు వెళ్లి వస్తున్నారు. కొద్దిమంది హైదరాబాద్‌కు వెళ్లి వారానికి ఒకసారి వచ్చి వెళ్తున్నారు. రాజధాని గ్రామాల్లో 17 వేల మంది కార్మికులు ఉంటే వారికి కనీస ప్రాధాన్యమివ్వకుండా ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులను నిర్మాణ కంపెనీలు తీసుకురావడంపై కార్మిక సంఘాలు మండిపడుతున్నాయి.

ఈ నేపథ్యంలో రాజధానిలో ▶ 2లో

స్థానికులకు ప్రాధాన్యమివ్వాలి

ఎం.రవి, సిపిఎం రాజధాని ప్రాంత కార్యదర్శి.

రాజధాని నిర్మాణంలో 29 గ్రామాల్లోని స్థానికంగా ఉంటున్న కార్మికులకు ప్రాధాన్యమివ్వాలని సిపిఎం రాజధాని ప్రాంత కార్యదర్శి ఎం.రవి కోరారు. దాదాపు 20 వేల మంది కార్మికులు పనులు లేక ఇతర ప్రాంతాలకు వెళ్తున్నారని తెలిపారు. నిర్మాణ కంపెనీలు ఇతర ప్రాంతాల వారిని తీసుకువచ్చినా స్థానికులకు కూడా అవకాశం ఇవ్వాలని, ఇతర ప్రాంతాల నుంచి వలస వచ్చిన వారికి కూడా భద్రత, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. తుళ్లూరు ఆస్పత్రిని 100 పడకల ఆస్పత్రిగా విస్తరించి 24 గంటలకు చికిత్సలు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు తగిన సదుపాయాలపై కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని, వలస కార్మికలకు కూడా ఇఎస్‌ఐ, పిఎఫ్‌వంటి సదుపాయాలు ఉండాలని చెప్పారు. పనులు జరిగేటప్పుడు ప్రమాదాలు జరగకుండా తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడుతున్న వైఎస్ జగన్

నేడు 'వెన్నుపోటు దిన' : జగన్

ప్రజాశక్తి - తెనాలి

ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం 'వెన్నుపోటు దినం' పేరిట రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే నిరసనలలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని వైసిపి అధినేత, మాజీ సిఎం జగన్ పిలుపునిచ్చారు. తెనాలిలో ముగ్గురు యువకులను పోలీసులు రోడ్డుపై బహిరంగంగా కొట్టడాన్ని నిరసిస్తూ మంగళ వారం ఆయన తెనాలి వచ్చారు. బాధిత కుటుం బాల పరామర్శ అనంతరం ఆయన మాట్లాడు తూ డిఎస్పీ, సిఐ, ఎస్ఐ స్థాయి వ్యక్తులను ప్రభుత్వం కలెక్షన్ ఏజెంట్లుగా రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటోందని, ఇసుక, మద్యం, మట్టి, క్వార్ట్ అక్రమ వ్యాపారాల ద్వారా వసూళ్లకు పాల్పడుతోందని విమర్శించారు. చంద్రబాబు సారధ్యంలో లా అండ్ ఆర్డర్ దిగజారిపోయా యన్నారు. ఇటీవల దాచేపల్లిలో హరికృష్ణ అనే వ్యక్తిపై అక్రమ కేసులు బనాయించి వేధించటం, రాజమండ్రిలో వైసిపి సోషల్ మీడియా యాక్టి విస్ట్ పులి సాగర్‌ను నిర్బంధించి అర్ధనగ్నంగా వేధింపులకు గురిచేయడం, మహిళలని కూడా చూడకుండా సోషల్ యాక్టివిస్టులు సుధారాణి కృష్ణవేణిని తీవ్ర వేధింపులకు గురి చేయడం నిత్యకృత్యమయ్యాయన్నారు. వైసిపికి చెందిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలపై అబద్ధపు సాక్ష్యాలు సృష్టించి దొంగ కేసులు నమోదు చేసి వేధిస్తున్న తీరు చంద్రబాబు, లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగానికి నిదర్శనంగా చెప్పారు. సూపర్ సిక్స్ హామీలన్నీ గాలికి వదిలేశారని, వైద్యరంగంలో ఆరోగ్యశ్రీకి రూ.3700 కోట్ల ఏడాదిగా బకాయిలు పెరిగిపోయాయని, విద్యారంగంలో ప్రోత్సాహకాలు కరువయ్యాయని, రైతులకు పెట్టుబడి సాయం అందే పరిస్థితి లేదని విమర్శించారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, డాక్టర్ మేరుగ నాగార్జున, విడుదల రజని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ఉన్నారు.

పొగాకును కొనాలని రేపు ధర్నా 2లో

'ఆశా'పై హత్యాచారం కేసులో ముగ్గురికి 20 ఏళ్ల జైలు వార్త మెయిన్‌లో

పర్యావరణ దినోత్సవంలో మొక్కలు నాటేందుకు

రేపు అనంతవరానికి సిఎం, డిప్యూటీ సిఎం రాక

ప్రజాశక్తి -తుళ్లూరు

ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం అనంతవరంలో గురువారం పర్యావరణ వేడుకలు నిర్వహించనున్నారు. సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పాల్గొని మొక్కలు నాటనున్న నేపథ్యంలో స్థలాన్ని గుంటూరు జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ భార్గవ్‌తేజ్, తహశీల్దార్ జి.సుజాత, అటవీశాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. 2017లో చంద్రబాబు అనంతవరం నర్సరీలో జరిగిన పర్యావరణ పరిరక్షణ దినోత్సవ వేడుకలలో పాల్గొని మొక్కలు నాటారు.మరోసారి అనంతవరంలో జరిగే వేడుకలలో పవన్ కల్యాణ్‌తో కలిసి పాల్గొననున్నారు.

ముందుకు సాగని బదిలీల ప్రక్రియ

- వైద్యారోగ్య శాఖలో ఖాళీల ప్రకటనలో తీవ్ర జాప్యం
- దరఖాస్తుకు ముగిసిన గడువు
- ఆందోళనలో వేలాది మంది ఉద్యోగులు

ప్రజాశక్తి-గుంటూరు

ఉద్యోగుల బదిలీలకు సంబంధించి వైద్య ఆరోగ్యశాఖలో అధికారులు వ్యవహరిస్తున్న తీరుతో బదిలీల ప్రక్రియ తీవ్ర జాప్యమవుతోంది. మంగళవారంతో దరఖాస్తు గడువు ముగిసినా ఇంత వరకూ ఖాళీలు, సీనియార్టీ వివరాలు వెల్లడించలేదు. దీంతో బదిలీల కోసం ఎదురు చూస్తున్న వేలాది మంది ఉద్యోగులు నిరాశలో ఉన్నారు. మెడికల్ అండ్ హెల్త్ గుంటూరు రీజనల్ డైరెక్టర్ పరిధిలోని ఉద్యోగులకు గుంటూరు జోన్ ఆర్డీ బదిలీలు చేపడతారు. రీజనల్ డైరెక్టర్ పరిధిలో స్టాఫ్ నర్సులు, హెడ్ నర్సులు, హెల్త్ సూపర్‌వైజర్ మేల్, ఫీమేల్, పబ్లిక్ హెల్త్ నర్సు, హెల్త్ ఎడ్యుకేటర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీర్లు, పారా మెడికల్ ఆఫీసర్లు, సీనియర్ అసిస్టెంట్లు, సూపర్నింటెంట్, ఆప్తామాలజిస్టు ఆఫీసర్లు, రేడియోగ్రాఫర్లు, ఫార్మశిస్టులు వంటి విధి కేడర్ల ఉద్యోగులు సుమారు 3 నుండి 4వేల మంది బదిలీల కోసం ఎదురు చూస్తున్నారు. అయితే ఆర్డీ పరిధిలోని ఖాళీల వివరాలు మంగళవారం సాయంత్రం వరకూ విడుదల చేయనేలేదు. ముందుగా ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మంగళవారంతో బదిలీలకు దరఖాస్తు ప్రక్రియ పూర్తి కావాల్సి ఉన్నా ఇంత వరకూ ఖాళీల వివరాలు, సీనియార్టీ లిస్టులు ప్రదర్శించకపోవటంపై విమర్శలు వస్తున్నాయి. జిల్లా స్థాయిలోని డిఎంహెచ్ఒ పరిధిలోని వివిధ కేడర్ పోస్టులకూ ఇదే పరిస్థితి నెలకొన్నది. కొందరు అధికారులకు మార్గదర్శకాలపై కూడా స్పష్టత లేదని, దరఖాస్తు గడువు ముగింపు దశకు వచ్చినా ఇప్పటికీ మార్గదర్శకాలపై ఉన్నతాధికారులను సంప్రదిస్తున్నట్లు తెలిసింది.

ప్రభుత్వం సాధారణ బదిలీలకు మే 15 నుండి జూన్ 2 వరకూ అవకాశం కల్పించింది. ఆ తర్వాత మరో ఐదు రోజులు గడువు పొడిగించింది. ప్రతి శాఖ వారి పరిధిలోని ఉద్యోగుల బదిలీలకు మార్గదర్శకాలు ఇవ్వాల్సి ▶ 2లో

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న పల్నాడు డిఇఒ చంద్రకళ

డిఎస్సీ పరీక్ష కేంద్రాల్లో పరిశీలన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఈనెల 6 నుంచి జులై 6 వరకు జరగనున్న డిఎస్సీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లను పల్నాడు జిల్లా విద్యా శాఖాధికారి ఎల్.చంద్రకళ మంగళవారం పరిశీలించారు. నరసరావుపేట మండలంలోని ఎన్ఇసి, ఎన్ఐటి, ఎఎంరెడ్డి, తిరుమల ఇంజినీరింగ్, ఎంఎఎం ఇంజినీరింగ్ కళాశాలలను సందర్శించారు. మరింత మెరుగైన వసతులను ఏర్పాటు చేయాలని ఆయా కళాశాలల నిర్వాహకులకు సూచించారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆయా పరీక్ష సెంటర్ల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను, ఇంటర్నెట్ పాయింట్లు మూసేయాలని ఆదేశించారు. మాస్ కాపీయింగ్‌కు అవకాశం లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా నిర్వాహకులు కృషి చేయాలన్నారు.

ముందుకు సాగని బదిలీల ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

ఉండగా, వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు ఆలస్యంగా మే 31న మార్గదర్శకాల విడుదల చేశారు. దీని ప్రకారం మే 31 నుండి జూన్ 3వ తేదీ వరకూ క్లియర్ వేకెన్సీలు, ఐదేళ్ల సర్వీసు నిండిన వారు వంటి వివరాలు వెల్లడించారు. ఆ వివరాలను బట్టి ఉద్యోగులు బదిలీలకు దరఖాస్తు చేసుకుంటారు. ఈ నాలుగు రోజుల సమయంలోనే బదిలీలు కోరుకునే వారు దరఖాస్తులు కూడా చేసుకోవాల్సి ఉంది. ఆతర్వాత వాటిని వివిధ దశల్లో పరిశీలించి, జూన్ 15 నుండి 17 మధ్య కౌన్సెలింగ్ నిర్వహించి, బదిలీల ఆర్డర్లు ఇవ్వాల్సి ఉంది. కానీ అధికారులు షెడ్యూలు పాటించట్లేదు. షెడ్యూలు ప్రకారం ఖాళీల ప్రకటన, దరఖాస్తు కోసం ప్రకటించిన నాలుగు రోజుల్లో ఆదివారం ఒకరోజు సెలువు వచ్చింది. సోమవారం, మంగళవారంలో ఈ ప్రక్రియ పూర్తి కాలేదు. దీంతో షెడ్యూలు మళ్లీ మార్చాల్సి ఉంటుంది. ప్రక్రియ ఆలస్యమైతే ప్రభుత్వం బదిలీలపై ప్రభుత్వం ఎత్తివేసిన నిషేధం గడువు ముగుస్తుందనే ఆందోళనలో ఉద్యోగులున్నారు. కావున వెంటనే లిస్టులు విడుదల చేయాలని, సకాలంలో బదిలీలు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

స్థానిక కార్మికులకు దక్కని ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

నెలకొన్న కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో వలస వచ్చిన కార్మికులకు భద్రత, తగిన సౌకర్యాలపై అధికారులు దృష్టి సారించారు. కొద్దిరోజుల క్రితం ఆయా శాఖల అధికారులతో విజయవాడలో సిఆర్‌డిఎ అధికారులు వలస కార్మికులకు భద్రత, సౌకర్యాలపై చర్చించారు. తాజాగా మంగళవారం తుళ్లూరు డిఎస్‌పి టి.మురళీకృష్ణ రాజధాని నిర్మాణంలో టెండర్లు పొందిన కంపెనీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ప్రధానంగా వలస కార్మికులకు భద్రత అంశంపై చర్చించారు. భద్రత చర్యలపై కంపెనీల ప్రతినిధులకు పలు సూచనలు చేశారు. వలస వచ్చిన కార్మికుల జాబితాలను ఇవ్వాలని కోరారు. కార్మికులు పనిచేసే పని ప్రదేశాల వద్ద, వారు నివాసం ఉంటున్న ప్రాంతాల్లో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, నేరస్తులను పనుల్లోకి తీసుకున్నా కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి హెచ్చరించారు. అయితే కార్మికుల భద్రత, తగిన మౌలిక సదుపాయాలపై కార్మిక సంఘాలకు ఇప్పటి వరకు భాగస్వామ్యం కల్పించలేదు. వలస కార్మికులకు వైద్య సదుపాయాలపై ఇంత వరకు తగిన నిర్ణయం తీసుకోలేదు. తుళ్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సదుపాయాలు అంతంత మాత్రంగా ఉండటం వల్ల ఏమైనా చికిత్సలు కావాలంటే విజయవాడ, గుంటూరు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

పలు ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విద్యుత్తు లైన్లు మరమ్మతు కారణంగా తెనాలి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎపిసిపిడిసియల్, ఆపరేషన్ సబ్ డివిజన్, తెనాలి డిఈఈ బోరుగడ్డ అశోక్ కుమార్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. నందుల పేట, బుర్రిపాలెం రోడ్డు, కవిరాజా పార్కు, వహాబ్ చౌక్, సాలిపేట, ఇస్లాంపేట, షరాఫ్ బజార్, రూరల్ ప్రాంతాలైన జగ్గడిగుంటపాలెం, పెదరావూరు, ఖాజీపేట, కొలకలూరు, న్యూ హౌసింగ్ కాలనీ, కూచిపూడి గ్రామాలలో ఉదయం 08:00 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

నేడు మెగా యోగా

ప్రజాశక్తి-గుంటూరు

అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యోగాంధ్ర 2025లో భాగంగా స్థానిక ఎన్టీఆర్ మునిసిపల్ స్టేడియం వద్ద నేడు ఉదయం 6 గంటలకు జిల్లా మెగా యోగా కార్యక్రమం జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు, స్టేక్ హోల్డర్స్ తో కలిసి ఈ కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు.

పొగాకును కొనాలని రేపు ధర్నా

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-గుంటూరు

రైతులతో పొగాకు పంటను వేయించి, కొనుగోలు చేయని కారణంగా ఈనెల 5న గుంటూరులోని జిపిఐ కంపెనీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు రైతు సంఘాల నాయకులు తెలిపారు. బ్రాడీపేటలోని పిఎల్‌రావు భవన్‌లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్, రైతుకూలీ సంఘం జిల్లా జిల్లా కార్యదర్శి వి.నరసింహారావు, ఏరువాక రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి పి.కోటేశ్వరరావు మాట్లాడారు. కంపెనీలు పంట కొంటామని రైతులకు బాండ్లు ఇచ్చి పంట వేయించారని, తీరా పంట చేతికొచ్చాక మొహం చాటేశాయని అన్నారు. గుంటూరు జిల్లాలో నల్లబర్లీ, తెల్లబర్లీ కలిపి సుమారు 10వేల ఎకరాలుపైగా సాగు చేశారన్నారు. గతేడాది క్వింటాళ్ రూ.20 వేలుంటే ఈ ఏడాది రూ.3 వేల నుండి రూ.5 వేలకు పడిపోయిందన్నారు. నల్లబర్లీ అసలు కొనుగోలు చేయట్లేదన్నారు. అనేక దఫాలు ప్రభుత్వంతో చర్చలు జరిపినా ఫలితం లేదని, కంపెనీలు ప్రభుత్వ ఆదేశాలు కూడా లెక్క చేయట్లేదని విమర్శించారు. మరోవైపు పంట సాగు చేసిన వారంతా చిన్న సన్నకారు రైతులేనని, అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టారని, పంట అమ్ముడుపోకపోవటంతో దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ఇద్దరు రైతులు ఆత్మహత్యకూ పాల్పడ్డారని తెలిపారు. ఇప్పటికైనా కొనుగోలు యాలని, కనీసం రూ.20వేలు ధర తగ్గకుండా కల్పించాలని డిమాండ్ చేశారు. లేకుంటే అన్ని కంపెనీల వద్ద ధర్నాలు చేస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఇ.అప్పారావు, రైతుసంఘం నాయకులు ఐ.రామారావు పాల్గొన్నారు.

కంపెనీలు చెప్పాయని పొగాకు వేశాం..

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఇదిలా ఉండగా ప్రత్తిపాడు మండలంలోని తిమ్మాపురం, గొట్టిపాడు మల్లయ్యపాలెం గ్రామాల్లో రైతుసంఘం పర్యటించి రైతులతో సమావేశాలు నిర్వహించింది. కౌలురైతులు, పేద రైతులు మాట్లాడుతూ కంపెనీలు చెప్పడంతో తాము ఎకరాకు రూ.లక్షన్నర వరకు పెట్టుబడి పెట్టామని, కౌలు చెల్లించామని, తీరా కంపెనీలు మూడునెలలైనా కొనలేదని ఆవేదన వెలిబుచ్చారు. అనంతరం రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, జిల్లా కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ రైతు సంఘాల ఆందోళనతో బాండ్లు ఇచ్చిన రైతుల దగ్గర మాత్రమే అరకొరగా కొంటున్నారని అన్నారు. అందరి వద్దా పొగాకు మొత్తం కొనుగోలు చేసేంతవరకు ఉద్యమిస్తామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగా గుంటూరులో జిపిఐ కంపెనీ వద్ద గురువారం జరిగే ధర్నాలో రైతులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. రైతుల పొగాకును కంపెనీలు కొనకపోతే ప్రభుత్వం బాధ్యత తీసుకోవాలన్నారు. పన్నుల రూపంలో వేల కోట్ల ఆదాయం గడిస్తున్న ప్రభుత్వం క్లిష్ట పరిస్థితుల్లో రైతుల ఆదుకోవడానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు.

రైతులతో సమావేశమైన వి.కృష్ణయ్య, అజయ్‌కుమార్

నేరస్తులను పరామర్శించటం విడ్డూరం : ఎమ్మెల్యే మాధవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తెనాలిలో గంజాయి విక్రయాలు, సామాన్యుల పై దాడులు, మహిళా పై వేధింపులు, హింసాత్మక ఘటనలకు పాల్పడిన నేరస్థులను మాజీ సిఎం జగన్ పరామర్శించడం విడ్డూరంగా ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. మంగళవారం తెనాలిలో జగన్ రెడ్డి పర్యటనను ఖండిస్తూ ఎమ్మెల్యే గల్లా మాధవి మీడియాతో మాట్లాడారు. మనీలాండరింగ్, క్విడ్ ప్రోకో కేసులు, క్రిమినల్ కేసులు ఉన్న జగన్ రెడ్డి తెనాలిలో రౌడీ షీటర్లను పరామర్శించటం సిగ్గు చేటని, గంజాయి బ్యాచ్ కు డాన్ లాగా జగన్ రెడ్డి మారిపోయారని ఎమ్మెల్యే గల్లా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత యువకుల మీద దాడి అంటున్న జగన్ రెడ్డి నేరస్థులకు కూడా కులాలు ఆపాదించి లబ్ధి పొందాలని చూస్తున్న జగన్ రెడ్డి ఎంతలాగా దిగజారిపోయారని ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. వైసిపి హయాంలో దళిత డాక్టర్ సుధాకర్ ను ఎలా హింసించి చంపారో, దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను చంపి డోర్ డెలివరీ చేసారో, అంబేద్కర్ విదేశీ విద్య, యస్సీ కార్పోరేషన్ ను ఎలా నిర్వీర్యం చేసారో ప్రజలు ఎవరు మర్చిపోలేదన్నారు. పోలీసులు, రౌడీ షీటర్ల మీద చర్యలు తీసుకుంటే దానిని రాజకీయం చేయాలనీ చూడటం జగన్ రెడ్డి క్రిమినల్ ఆలోచనలకు నిదర్శనమని, ఇటువంటి పర్యటన్లు చేస్తే త్వరలోనే వైసిపి కనుమరుగు అవ్వటం ఖాయమని ఎద్దేవ చేశారు.

విధ్వంస ఆలోచనల నుంచి జగన్ బయటపడాలి : నరేంద్ర

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అభివృద్ధి, ప్రజా సంక్షేమ మరచి విధ్వంసాన్ని ఆయుధంగా ఎంచుకున్న మాజీ సిఎం వైఎస్ జగన్ తన ఆలోచనల నుంచి బయటకు రావాలని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర తెలిపారు. గుంటూరులోని టిడిపి కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ జగన్ మరో సారి సైకోలను మానసికంగా సిద్ధం చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. తెనాలిలో పోలీసు వాహనం మీద ఎక్కి హల్ చల్ చేయడం ఇందుకు నిదర్శనం అన్నారు. పోలీసులు వాహనం మీద హల్ చల్ చేసిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

నేడు వైసిపి నిరసన ర్యాలీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను నెరవేర్చనందుకు నిరసనగా బుధవారం జిల్లా వ్యాప్తంగా వైసిపి నాయకులు వెన్నుపోటు దినం పాటించనున్నారు. గుంటూరు, నరసరావుపేటలో జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రాలు సమర్పించనున్నారు. అలాగే అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో కూడా ఇదే రీతిలో ఆర్‌డివో, తహశీల్దార్ల కార్యాలయాల ఎదుట ధర్నా చేసిన నిరసన తెలపనున్నారు. ఈ మేరకు అన్ని నియోజకవర్గాల్లో ర్యాలీలు నిర్వహించి నిరసన తెలియజేస్తామని మాజీ మంత్రి అంబటి రాంబాబు తెలిపారు. సూపర్ సిక్స్ హామీలతో పాటు, మేనిఫెస్టోలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను కూటమి ప్రభుత్వం ఉల్లంఘించిందన్నారు. ఎస్.సి.ఎస్‌టి, బిసి, మైనార్టీలకు 50 ఏళ్లు నిండితే ఫించన్లు ఇస్తామని ఎన్నికల ప్రచారంలో చెప్పి ఏడాదిగా ఒక్కరికి కూడా కొత్త ఫించన్లు ఇవ్వలేదన్నారు. అలాగే అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, ప్రతి మహిళకు నెలకు రూ.1500, నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఊసేలేదన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

ప్రజాశక్తి - తాడేపల్లి

'వెన్నుపోటు దినం' కార్యక్రమాన్ని రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎస్సీ నాయకులు కార్యకర్తలు, ఎస్టీ, బీసీ, మైనార్టీలు విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ విభాగ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే టీ.జే.ఆర్. సుధాకర్‌బాబు అన్నారు. ఈ మేరకు పోస్టర్‌ను ఆయన తాడేపల్లిలో ఆవిష్కరించరు. ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూదాల శీను. రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్, గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, తాడేపల్లి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుకోటి శ్రీనివాస మధు, బోడా ప్రేమ్ కుమార్, ఆనంద్ పాల్గొన్నారు.

బహిరంగం మద్యపానాన్ని ఉపేక్షించేది లేదు

ప్రజాశక్తి - మంగళగిరి

డ్రోన్ కెమెరా లతో అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తున్నారు మంగళగిరి అర్బన్ పోలీసులు. బహిరంగ మద్యపానం, గంజాయి సేవించడం వంటి వాటిపై ఉక్కు పాదం మోపుతున్నారు. అర్బన్ సీఐ డి. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో టిడ్కో గృహ సముదాయాలు, ఆటో నగర్, ఆర్టీసీ డిపో రోడ్డు ప్రాంతాలలో డ్రోన్ కెమెరాల ద్వారా పలువురు ఆకతాయిలను మంగళవారం సాయంత్రం గుర్తించారు. వారికి సిఐ వినోద్ కుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. బహిరంగంగా మద్యపానం సేవించినా, అల్లర్లకు పాల్పడినా, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైలెన్సర్ లో తీసేసి బిగ్గర శబ్దాలతో ద్విచక్ర వాహనాలను నడిపితే వాహనాలను సీజ్ చేయటంతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు. డ్రోన్ కెమెరాలతో నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. తరచూ వివిధ పనులపై స్థానికులు తిరుగుతుంటారని, మహిళలు, ఉద్యోగులు రాకపోకలు సాగిస్తుంటారని వారికి ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ, ప్రజా జీవనానికి ఆటంకం కలిగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా సిఐ వినోద్ కుమార్ హెచ్చరించారు.

IN THE COURT OF THE XII ADDL. DISTRICT JUDGE CUM FAMILY COURT, GUNTUR

I.A. NO. 844/2024 IN O.S. 278/2017

Between :
Ramineni Sambrajyam and 2 others
.... Petitioners / Plaintiffs
AND
Dasari Nageswara Rao .
... Respondent / Defendant

Defendant :
Dasari Nageswara Rao, S/o Ankamma, Hindu, aged about 57 Years, R/o Door No. 5-6-2/105, Near HP Gas godown, 4/6, Ashok Nagar, Guntur.

పై నెంబరు దావాలో పై కోర్టులో ఫైనల్ డిక్రీ పొందుటకు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీకు నోటీసు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా ఆర్డరు వేసినందున ది. 17-6-2025 వ తేదీన ఉదయం 10-30 గం.లకు పై కోర్టులో మీరు గానీ, మీ తరపు వకీలు గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన గలరు. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించెదరని మీకు తెలియజేయుచున్నాము.

వాయిదాతేది : 17-6-2025

పమిడి సుబ్బారావు,
అడ్వకేట్, గుంటూరు.
సెల్ నెం : **7993913699**

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

మల్లం రామారావు S/o కొండయ్య అను నేను నాదెండ్ల మండలం ఈర్లపాడు గ్రామ వాసిని మా నాన్న గారైన మల్లం కొండయ్య S/o గురవయ్య గారికి ప్రత్తిపాడు గ్రామం లో సెటిల్మెంట్ దస్తావేజు నెంబర్ 6714/1980, లింకు దస్తావేజు నెంబర్ 1329/1980 ద్వారా వ్యవసాయ భూములు సంక్రమించి ఉన్నది.సదరు దస్తావేజు నేను అనగా మల్లం రామారావు ఈర్లపాడు గ్రామం నుండి నాదెండ్ల మండలం లోని జిరాక్స్ నిమిత్తం వెళతుండగా మార్గం మద్యలో ఒరిజినల్ డాక్యుమెంట్ ఉన్న కవర్ పడి పోయింది.వెంటనే వెనక్కి వెళ్ళి వెతికి చుట్టూ పక్కల కూడా వెతికిన ఒరిజినల్ దస్తావేజు కనిపించలేదు ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నంబర్లకు, అడ్రస్ కు తెలియజేయగలరు.

మల్లం రామారావు S/o కొండయ్య,
ఈర్లపాడు గ్రామం, నాదెండ్ల మండలం
సెల్:6309134537

వేలం ప్రకటన

IN THE COURT OF THE PRL, CIVIL JUDGE (JUNIOR DIVISION) TENALI
EP 45/2025 in OS 611/2024

Between:
Tholuchuri Siva Rama Krishna ...DHR
Vs
Thullimilli Siva Venkateswara Rao... JDR

పై నెంబరు గల ఇ.పి. లోని ఈ క్రింది షెడ్యూలు దాఖలా JDR తాలూకు స్థిరాస్థిని పై కోర్టు వారి ఎదుట ది.23-6-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని॥ లకు వేలం జరుపబడును. కావున వేలంపాట పాడ దలచినవారు పై కోర్టు వారి ఎదుట హాజరై వేలంపాట నందు పాల్గొనవచ్చును.

Schedule Property:
Item No.1 Guntur District, Kollipara Regn. District, Dantaluru Village Panchayat, Dantaluru village: D.No.57/2 -Ac.2-12 cents Minjumale (total area of land) bounded--
East: Boundary of Panta Kalva
South Property belongs to Thullimilli Nageswara Rao
West: Property belongs to Thullimilli Sambalah
North Property belongs to Thullimilli Gopi (C-Schdule)

within these boundaries agricultural land measuring Ac.0-94 cents wet land, with the land situated on the northern side of the said land having D.No. 56, 57/1,2 Irrigation of the crops is done through the crop irrigation canal along the western embankment of the land and all associated easement rights are Included.

Note: As per E.C. the J.D.R: Thullimilli Siva Venkateswara Rao, and his wife Lakshmi Tirupatamma mortgaged the schedule property to Athota P.A.C.S., So, the sale will be held subject to the said Mortgage u/doc. 339/ 185, doct. 15/2024 (1) of SRO, Kollipara 706, dated 01-02-2024.

వేలం తేది - 23-6-2025
ఫర్దర్ హియరింగ్ - 30-6-2025
DHR Value :Rs. 20,00,000/-
Amin Value : Rs. 35,00,000/-
Market Value Per acre 19,00,000/-
(As per M.V. Basic Register)

శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో
O/o. Peta Pitchaiah,
Shaik Firoz Basha,
Peta Prathyusha,
DHR తరపున అడ్వకేట్స్, తెనాలి
Cell : 9293052501.

దారికాచి దోపిడీ చేస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ఒంటరిగా వెళ్తున్న వ్యక్తులపై దారి కాచి వారిని ఆపి వారి మెడపై పదునైన హుక్కు పెట్టి వారి దగ్గర ఎంత ఉంటే అంత దోచుకుంటున్న వ్యక్తిని అరెస్టు చేసినట్లు ప్రత్తిపాడు ఎస్ ఐ నాగేంద్ర తెలిపారు. దేవర శ్రీను అను వ్యక్తి అర్‌టిఓ ఆఫీస్ దగ్గర కోటప్పకొండ రోడ్డు నరసరావు పేట పట్టణము పల నాడు జిల్లాలో ఈనెల 3వ తేదీన ఉదయము సుమారు 5 గంటలకు నల్లపాడు వెళ్ళే దారిలో హెరీసన్న మందిరానికి కొద్ది దూరంలో టాయిలెట్ పోసుకుంటున్న ఒక వ్యక్తిని బెదిరించి అతని వద్ద రూ.5వేలు, ఒప్పో ఫోన్ తీసుకోవడమే కాకుండా అతని ముఖం మీద కొట్టి ఆకడ నుండి బయలు దేరి ప్రత్తిపాడు మండలం లోని చిన కొండ్రుపాడు మీదగా డొంక రోడ్డు వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో తుమ్మలపాలెం లోని శాఖమూరి శ్రీనివాసరావు ఇంటి దగ్గర నుంచి తన ద్విచక్ర వాహనం మీద బయలుదేరి కొత్త మల్లయ్యపాలెంలో ఉన్న గొర్రెల దగ్గరకు వచ్చేసరికి, అతనిని అడ్డగించానేజ శాఖమూరి శ్రీనివాసరావు బండి ఆపిన వెంటనే ఆయన పీక మీద హుక్కు ఉంచి చంపుతామని బెదిరించి రూ. 3600లు బలవంతంగా లాక్కొని, ముఖం మీద పిడుగులు గుద్ది, బండి తాళం లాక్కొని పక్కనే ఉన్న పొదలల్లో పడవేసి, ముగ్గురు అక్కడ నుండి నెంబర్ ప్లేట్ లేని వైట్ కలర్ బండి మీద పారిపోయారు. ఆయన శాఖమూరి శ్రీనివాసరావు అకడ నుండి బయలుదేరి ప్రత్తిపాడు పోలీస్ స్టేషనుకు వచ్చి పిర్యాదు చేశారు. ఎస్ఐ నాగేంద్ర బోయపాలెం నుండి గొట్టిపాడు పోవు రోడ్డులోని వైన్ షాప్ వద్ద గాలించగా అక్కడ ముగ్గురు కుర్రవాళ్ళు వైన్‌షాప్‌లో మందు తాగుచుండగా ఎస్ఐ సిబ్బంది సాయంతో పట్టుకునే ప్రయత్నం చేయగా ఇద్దరు వ్యక్తులు పారిపోయారు. ఒక్క వ్యక్తిని పట్టుకున్నారు. అతని దేవర భవాని ప్రసాద్ అని ఆ పారిపోయిన వారి పేర్లు అడుగగా జాజం సంతోష్, కోటి అని చెప్పినాడు. దేవర భవాని ప్రసాద్ వద్ద రూ..500లు, తెల్లని నెంబర్ ప్లేట్ లేని యాక్సిస్ బండి, ఒప్పో ఫోన్ స్వాధీన పరుచు కున్నట్లు ఎస్ఐ నాగేంద్ర తెలిపారు. అతని మీద గతంలో వివిధ స్టేషన్లలో 27 కేసులు నమోదు అయినట్లు తెలిపారు.

దొరికిన దొంగ

ప్రజాశక్తి- తాడేపల్లి

ఏటీఎంలోకెళ్ళి డబ్బులు తీసి పెట్టండి అని అపరిచిత వ్యక్తులను సాయం అడిగారు మీరు బోల్తా పడ్డట్టే. మంగళ వారం ఉండవల్లి సెంటర్ ఎస్బిఐ ఏటీఎంలో వృద్ధురాలు తన పెన్షన్ డబ్బులు తీసి ఇవ్వమని అక్కడే ఉన్న ఓ వ్యక్తిని కోరింది. సదరు వ్యక్తి ఆ ఏటీఎం కార్డుతో వృద్ధురాలు డబ్బులు కాజేయ డానికి ప్రయత్నం చేశాడు. ఇది గమనించిన మరో వ్యక్తి తాడే పల్లి పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ ప్రతాప్ కుమార్ వెంటనే ఆ ప్రాంతాన్ని చేరుకొని ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం చెందిన సురేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని కటకటాల వెనక్కి నెట్టారు. ఏటీఎంలో నగదు డ్రా చేసే సమయంలో అపరిచిత వ్యక్తుల సహాయం తీసుకోవద్దని ఎస్ఐ ప్రతాప్ కుమార్ సూచించారు. తమ పిన్ నెంబర్ను ఎవరికి చెప్పవద్దని కోరారు. ఏటీఎం దొంగల పట్ల అప్రమత్తం గా ఉండాలని చెప్పారు. ఎవరికైనా అనుమానం వస్తే వెంటనే పోలీసులు లేదాబ్యాంక్ అధికారులకు ఫోన్ చేయాలని కోరారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందివ్వాలి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందివ్వాలని మాచర్ల ఎం ఈ ఓ అల్లి సురేష్ అన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందిచే మధ్యాహ్నం భోజనం వండే వంట కార్మికులకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం మాచర్ల పట్టణంలోని స్థానిక కిడ్స్ పాఠశాలలో మంగళవారం జరిగింది. శిక్షణ కార్యక్రమంలో మాచర్ల ఎంఈఓ అల్లి సురేష్ పాల్గొని వారికి పలు సూచనలను సలహాలను అందించారు. ఇకనుంచి ప్రభుత్వ పాఠశాలలకు సన్న బియ్యం సరఫరా జరుగుతుం దన్నారు. వంటవారు తప్పనిసరిగా యూనిఫామ్ వాడాలని సూచిం చారు. కార్యక్రమంలో ప్రభుత్వ ఎలిమెంటరీ ఎయిడెడ్ 62 పాఠశాలలకు సంబంధించి 100 మంది వంట కార్మికులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ పర్చూరు జూడిష్యల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ & సివిల్ జడ్జ్ (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

D.V.C. 4/2024

Between:-
రావూరి స్వప్న ..పిటిషనరు.
Vs
రావూరి రమేష్ బాబు వగైరాలు ....రెస్పోండెంట్స్

To.
1) కాపా అనంతలక్ష్మి. W/o లేట్ శ్రీనివాసరావు R/o 3లైన్, నల్లచెరువు, గుంటూరు
2) కాపా హర్ష వర్ధన్, S/o లేట్ శ్రీనివాసరావు R/o డో.నెం.106/1, తిమ్మాపురం గ్రామం, యద్లపాడు మండలం, పల్నాడు జిల్లా.
3) కాపా సాయితేజ, S/o లేట్ శ్రీనివాసరావు R/o డో.నెం.106/1, తిమ్మాపురం గ్రామం, యద్లపాడు మండలం, పల్నాడు జిల్లా.

పై కోర్ట్ నందు పిటిషనర్, పిటిషను పరిహారం నిమిత్తం మీ పైధాఖలు చేయగా, సదరు పిటిషను నందు మీహాజరు నిమిత్తం వాయిదా ది.27-06-2025. కావున మీరు పైకోర్ట్ వారి ఏదుట వాయిదా తేదీ.27-06-2025న ఉదయం గం.10.30ని.కు స్వయంగా కానీ వకీలు ద్వారా కానీ హాజరు అయి, మీఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీపరోక్షమున వ్యవహారం తీర్మానం చేయబడునని, ఇందుమూలంగా తెలియచేయుట మైనది.

// కోర్ట్ వారి ఉత్తర్వులు మేరకు //
వాయిదా తేదీ : 27-06-2025.
పర్చూరు
తేదీ :02-06-2025 ఇట్లు
పోతిని సురేంద్ర.
దగ్గుబాటి రాఘవయ్యచౌదరి
పిటిషనర్ అడ్వొకేట్స్

దావా సమన్లు

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION) :: GUNTUR
O.S.No.914 / 2022

Between
Kothamasu Ramanjaneyulu ... Plaintiff
and
Tiruveedhi Gurivisetty ... Defendant

To:
Tiruveedhi Gurivi Setty,
S/o. Subba Rao, 45 years,
R/o.D.No.11-3-76, Rama Talkies Line,
Macherla, Guntur district.

పై నెంబరు దావా అయిన ఓ.యస్.నెం. 914/2022లో మరియు పిటీషన్ అయిన ఐ.ఎ. నెం.307/2022 ఇన్ ఓ.యస్.నెం. 914/2022లో ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు మరియు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సమన్లు substituted service ద్వారా పేపరు ప్రకటనకు ఆర్డరు వేస్తూ, మీ యొక్క హాజరు నిమిత్తం ది.20-06-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజున ఉదయం గం॥ 10-30 ని॥ లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ వకీలుగారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యడల శ్రీ కోర్టు వారిచే మీ పరోక్షముగా తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేదీ : 20-06-2025.
బి. రమేష్
వాది తరపు న్యాయవాది
సెల్ నెం.9000840043.

NARASARAROPET MUNICIPALITY, NARASARAOPET
'e'- Procurement - Tender Notice

Tender Notice No.147/2025/E1, Dt.03-06-2025

1	Total No of Works	5 Nos. of works (Nit. No.87A/2024-25-3rd Call, 7A/2025-26- 2nd call, 8A/2025-26 to 10A/2025-26-1st Call.
2	Total Estimate Value of Works	Rs.34,76,000/-
3	Bid document download starting date.	04-06-2025 11:00 AM
4	Bid document download end date.	18-06-2025 04:00 PM
5	Last Date & Time for receipt of Bids.	18-06-2025 05:00 PM
6	**(Nit.No.87A/2024-25, 7A/2025-26 and 8A/2025-26 to 10A/2025-26- (Municipal General Funds)**	

Note: Any addendum/corrigendum/bid clarifications/time extension shall be issued on the website only. No separate press notification shall be issued. Further details can be seen @ e-Procurement market place at **www.tender.apeprocurement.gov.in**

Sd/-Commissioner,
NARASARAOPET MUNICIPALITY, NARASARAOPET.

జగన్ రాకపై ఎమ్మార్పీఎస్ నిరసన

ప్రజాశక్తి- తెనాలి

రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి వైయస్ జగన్ తెనాలి రాక సందర్భంగా ఎంఆర్పిఎస్, దాని అనుబంధ సంఘాలు స్థానిక విఎస్ఆర్ కళాశాల వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి దళిత నాయకులు సుద్ధపల్లి నాగరాజు మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉండంగా దళితులపై అనేకదాడులు జరిగా యని, అప్పటి ముఖ్యమంత్రి జగన్ ఏనాడూ స్పందించలేద న్నారు. అసలు తెనాలిలో గంజాయిని పెంచి పోషించింది వైసీపీ అని ఆరోపించారు. పైగా గంజాయి కేసులో నిందితులై ఉండి, కానిస్టేబుల్ పై దాడి చేసిన నిందితులను పరామర్శించేందుకు జగన్ తెనాలి రావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉన్నం ధర్మారావు మాదిగ మాట్లాడుతూ వైసిపి హయాంలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన నూతక్కి రవికిరణ్ అయితా నగర్ నడిబొడ్డున ఓ ఇంట్లో హత్యకు గురైతే అప్పటి శాసన సభ్యులు శివకుమార్, మంత్రి మేరుగ నాగార్జున స్పందించ లేదని, ఇప్పుడు వివిధ కేసుల్లో నిందితులకు అరికాళ్ళ కోటింగ్ ఇచ్చిన పోలీసులపై జగన్ తప్పు పట్టడం నేరస్తులను సమర్ధిం చటమేనని చెప్పారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగా కార్యక్రమానికి తరలి రండి

ప్రజాశక్తి- దుర్గి

పల్నాడు కలెక్టర్ అరుణ్ బాబు సారథ్యంలో జరిగే యోగ కార్యక్రమానికి దుర్గి మండల ప్రజలు తరలి రావాలని దుర్గి ఎంపీడీవో శివప్రసాద్ మంగళవారం కోరారు. యోగ మాసోత్స వాల్లో భాగంగా బుధవారం పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్‌లో యోగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారని ఎంపీడీవో తెలిపారు.

6న రక్తదాన శిబిర

ప్రజాశక్తి-ఈపూరు

జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఈనెల ఆరవ తేదీన మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తహసిల్దార్ ఎ.నళిని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆయా ప్రభుత్వ శాఖల సిబ్బంది, ప్రజలు కార్యక్రమంలో పాల్గొని ఆసక్తి ఉన్నవారు రక్తదానం చేయాలని కోరారు.రక్తదానం చేసిన వారికి సొసైటీ ద్వారా సర్టిఫికెట్ అందజేస్తామన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-ఈపూరు

ఈపూరు విద్యుత్ ఉప కేంద్రం పరిధి లోని ఈపూరు ఫీడర్ ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఎస్ గాంధీ బాబు మంగళవారం తెలిపారు. కార్పొరేట్ కార్యాలయ ఆదేశాల మేరకు విద్యుత్ రీడింగ్‌లో పాల్గొనని సిబ్బంది మండల విద్యుత్ శాఖ కార్యాలయంలో హాజరు అవ్వాలని ఎవరికి మినహాయింపు లేదని ఏఈ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విగతజీవిగా పడివున్న మల్లీశ్వరి

ఒంటరి మహిళ అను మానాస్పద స్థితిలో మృతి చెం దిన ఘటన తెనాలి ముత్తెం శెట్టిపాలెంలో చోటు చేసుకుంది. స్థానిక వైకుంఠ పురం రోడ్డులోని కబేల వంతెన వద్ద తాడిపత్రి మల్లేశ్వరి (60) అనే మహిళ టిఫిన్ బండి నిర్వహిస్తూ ఒంటరిగా జీవనం సాగిస్తోం ది. బుధవారం ఉదయం టిఫిన్ బండి నిర్వహిం చక పోవడంతో మృతురాలి కుమార్తె నాగమణి ఇంటికి వెళ్లి చూడగా అప్పటికే మల్లేశ్వరి విగతజీవిగా పడివుంది. ఇంట్లో బీరువా తెరచి ఉన్నట్లు కనిపించింది. అందులోని బంగారం మాయ మైనట్లు మృతురాలి కుమార్తె గుర్తించి ఒకటవ పట్టణ పోలీసు లకు ఫిర్యాదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాన్ని పంచనామా నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి, విచారణ చేపట్టినట్లు ఒకటవ పట్టణ ఎస్.హెచ్.ఓ వి మల్లికార్జునరావు తెలిపారు.

దుర్గి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా యోబు

ప్రజాశక్తి- దుర్గి

దుర్గి మండలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా యోబు బదిలీపై వచ్చినట్టు తహసిల్దార్ ఫణీంద్ర కుమార్ మంగళవారం తెలిపారు. గురజాల ఆర్డీవో కార్యాల యంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తూ ఇటీవల జరిగిన మార్పులు చేర్పులు భాగంగా దుర్గి మండలా నికి బదిలీ అయినట్లు తెలిపారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ యోబు తహసిల్దార్ ఫణీంద్ర కుమార్‌ను కలసి బాధ్యతలు స్వీకరించారు.

జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

భూ సమస్యలను పరిష్కరించండి
జాయింట్ కలెక్టర్‌ను కోరిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలంలోని లింగంగుంట్ల అగ్రహారం భూముల సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో మంగళవారం జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ గనోరే ను లింగంగుంట్ల టిడిపి నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లింగంగుంట్ల గ్రామ ప్రజలు అగ్ర హారం భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన అంశాలను పరిశీలించాలని కోరామన్నారు. అగ్రహారం భూముల సమస్య పరిష్కారం కోసం లింగంగుంట్ల ప్రజలు, ఆయా భూము లు సాగు చేసుకుని జీవనం గడుపుతున్న రైతులు దశాబ్దాలుగా ఎదురు చూస్తున్నారన్నారన్నారు. భూముల రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా అయ్యేలా చూడాలని కోరినట్లు తెలిపారు. దీనిపై జాయింట్ కలెక్టర్ సానుకూలంగా స్పందించారన్నారు. కార్య క్రమంలో కూటమి నాయకులు కపలవాయి విజయ్ కుమార్, మిరియాల వెంకటసుబ్బమ్మ, గ్రామ నాయకులు పొన్నపాటి ఈశ్వర రెడ్డి, గంగుల పెద్దిరెడ్డి పాల్గొన్నారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న పోటీ నిర్వాహకులు

చెస్ పోటీల కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - నరసరావుపేట టౌన్

నరసరావుపేట చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ కల్పవల్లి సేవా ట్రస్ట్ వారి సహకారంతో నరసరావుపేట మండల స్థాయి చదరంగం పోటీలను ఈ నెల 7, 8వ తేదీలలో వాగ్దేవి జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు నరసరావుపేట చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ అధ్యక్షులు వనమా సాంబశివరావు తెలిపారు. మంగళవారం ఆయన పోటీల కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ పోటీలలో పదవతరగతిలోపు విద్యార్థులు పాల్గొనవలసినదిగా కోరారు. పోటీలలో పాల్గొనే వారు రూ. 200లు ఎంట్రీ ఫీజు చెల్లించి ఎవరి చెస్ బోర్డు వారే తీసుకురావాలని తెలిపారు. గెలుపొందిన వారికి నగదుతో పాటు ప్రత్యేక బహుమతులు ఉన్నాయని తెలిపారు. ఈ పోటీలను ఆయుర్వేదిక్ డాక్టర్ కే.కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 8897341989 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలన్నారు. కరపత్రాల ఆవిష్కరణలో వనమా సాంబశివరావు, కోటేశ్వరరావు, వెల్లంపల్లి కేశవరావు,చేగు వెంకటేశ్వరరావు, తాళ్లూరి సత్య నారాయణ, వనమా శ్రీనివాసరావు, టి. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పోటీల్లో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం ఎస్.ఎస్.ఎన్ కళాశాల క్రీడా ప్రాంగణంలో గల స్విమ్మింగ్ పూల్‌లో ఈ నెల ఒకటిన జరిగిన 11 వ రాష్ట్ర స్థాయి అంతర జిల్లాల సీనియర్స్ స్విమ్మింగ్ పోటీలలో పాల్గొన్న తమ విద్యార్థి ఎస్.జగదీష్ 2 బంగారు పతకాలు, 1 రజిత పతకం సాధించారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ఎస్ సుధీర్ తెలిపారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో కళాశాల పాలకవర్గ అధ్యక్షులు కపలవాయి విజయ్ కుమార్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నాగసరపు సుబ్బరాయ గుప్తాలు జగదీష్‌ను సత్కరించారు. జగదీష్ చదువులో రాణిస్తూనే మరో వైపు స్విమ్మింగ్‌లో100, 200 మీటర్ల ఫ్రీస్టయిల్, బట్టర్ ఫ్లై ఈవెంట్స్‌లో కూడా సత్తా చాటి పతకాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. సిబ్బంది అభినందనలు తెలిపారు.

మద్దతు ధరల్లేక పొగాకు రైతుల్లో ఆందోళన

కోటా సింగయ్య పొలంలో వర్షానికి తడిసిన పొగాకు

పొలాల్లో ఆరబెట్టిన పొగాకు

మాట్లాడుతున్న పట్టణాధ్యక్షులు సాతులూరి లూథర్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ఇటీవల కురిసిన వర్షాలకు రుతుపవనాలతో కురుస్తున్న వర్షాల వల్ల మండెల్లోకి నీరు పోయి పొగాకు తడిచి నల్లగా మారి పనికి రాకుండా పోయిందని రైతులు అన్నారు. కొనుగోలు ఆలస్యం అయ్యేకొద్ది పొగాకు పనికి రాకుండా పోతోందంటున్నారు. ఆరుగాలం కష్టించి పంటలను పండించటం ఒక ఎత్తు అయితే వాటిని అమ్ముకోవటం మరో ఎత్తవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేకంగా నియోజకవర్గంలో ఈ సంవత్సరం పొగాకు రైతుల అవస్థలు చెప్పనలివి కానీ విధంగా ఉన్నాయి.. ఫిబ్రవరి, మార్చిలో పూర్తిగా అమ్ముకోవాల్సిన పొగాకు జూన్ మొదటి వారం అయిపో వస్తున్నా మొత్తంగా ఉన్న పొగాకు లో 20, 25 శాతం కూడా అమ్ముకోలేక పోయామన్నారు. కొంటామన్న కంపెనీలు ఉలుకు పలుకు లేదని... ఎకరాకు పది, పన్నెండు క్వింటాలు దిగుబడి వచ్చిందని దీనిలో బెస్ట్‌లు షుమారుగా 5, 6 క్వింటాలు వస్తుందని తెలిపారు. మిగిలింది సెకండ్లు, టాపులుగా ఉన్నాయన్నారు. బెస్టు కిలో రూ.65లు వేస్తున్నారని కన్నీటి పర్యంత మౌతున్నారు. అది గూడా కంపెనీల దయతో కొనుగోలు చేస్తే ఆ రేటు అన్నారు. ఈ విధంగా అమ్ముకుంటే ఎకరాకు సుమారుగా రూ. 40 నుంచి 60 వేల వరకు నష్ట మొస్తోందని వాపో తున్నారు. మిగిలిన సెకండ్లు, టాప్లు ఎందుకూ పనికిరా దన్నారు. పోయిన సంవత్సరం లాగా రూ. 18 వేలకు కొను గోలు చేస్తారనుకుంటే రూ. 15 వేలు ఒకటి రెండు చెక్కుకు కొనుగోలు చేసి ఆపివేస్తున్నారనీ, కనీసం అదే రేటుకు కొంటారనుకుంటే చివరికి రూ.12 వేలకు వేస్తున్నారని చెప్పారు. అయినా కొనుగోలు చేయక పోవటంతో మనో ధైర్యాన్ని కోల్పోవలసి వస్తోందని రైతులు పేర్కొంటున్నారు.

మండల పరిధిలోని పసుమర్రు గ్రామ వాసి కోటా సింగయ్య మాట్లాడుతూ ఎంతో జాగ్రత్తగా రెండు, మూడు పట్టలు కప్పినా నీరు లోపలికి వెళ్లిందనీ, అర క్వింటా పొగాకు దాకా నష్టపోవాల్సి వచ్చిందని కన్నీరు పెట్టుకున్నారు.

మరో రైతు మాట్లాడుతూ హెచ్.డి.4 ఏ కింద కిలో రూ. 22లు వేశారని బాకీలు, కూలీలు ఇళ్ల చుట్టూ తిరుగుతున్నారనీ, ఏమి చేయాలో తెలియటం లేదన్నారు. ఇప్పటికైనా పొగాకు కంపెనీలు స్పందించి మొదటి రెండో రకం రూ. 12 వేల చొప్పున కొనుగోలు చేయాలన్నారు.

కౌలు రైతుల సంఘం చిలకలూరిపేట పట్టణ అధ్యక్షులు సాతు లూరి లూతర్ మాట్లాడుతూ కంపెనీ వారు పొగాకులో ఈనే కూడా వదలరని ముక్కు పొడి పౌడర్లకు, కీనిలకు, గుట్కాలకు పొడి వాడతారనీ, అటువంటప్పుడు రైతులను ఇబ్బందులు పెట్టటం సమంజసం కాదని అన్నారు. ఇప్పటికైనా కంపెనీలు వెంటనే కొనాలని లేకుంటే ప్రభుత్వమే ప్రత్యామ్నాయంగా విదేశీ కంపెనీలను అవకాశం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనెల 5వ తారీఖున గుంటూరులోని జిపిఏ కంపెనీ దగ్గర చేపట్టే నిరసన ధర్నాను జయప్రదం చేయాలని పసుమర్తి, రామచంద్రాపురం, మురికిపూడి, గోపాలం వారి పాలెం రైతులకు పిలుపు నిచ్చారు.

నల్ల బడ్డ పొగాకు

తెలుగువారి చారిత్రక వైభవానికి ప్రతీక కొండవీడుకోట

ప్రజాశక్తి - యడ్లపాడు

మండలంలోని చారిత్రక ప్రసిద్ధి గాంచిన కొండవీడు కోటను మాజీ రాజ్యసభ సభ్యుడు, రాజకీయ విశ్లేషకుడు డాక్టర్ తులసిరెడ్డి మంగళవారం సందర్శించారు. ముందుగా ఘాట్‌రోడ్డు, మహాద్వారం, పిల్లల క్రీడాపార్కు, తూర్పు ద్వారము (కట్టిలదిద్ది వాకిలి), లక్ష్మీనరసింహస్వామి ఆలయం, వేమన మండపం, అనవేమారెడ్డి విగ్రహం, చారిత్రక అంశాలను వివరించే గ్యాలరీ, ముత్యాలమ్మ, పుట్టాలమ్మ, వెదుళ్ల చెరువు డెక్కు ప్రాంతాలతో పాటు కొండపై ఉన్న చారిత్రక ప్రదేశాలను ఆసక్తిగా తిలకించారు. కొండవీటి కైఫియత్తు ఆధారంగా 72 మంది పాలెగాండ్ల తిరుగుబాటును అణచివేసేందుకు బావిలో కత్తులు అమర్చి జరిగిన ఘోర ఘటనను కల్లి శివారెడ్డి వివరించారు. కొండవీటి రెడ్డిరాజుల వారసత్వ ప్రదర్శనశాలను సందర్శించారు. అక్కడ ఇటీవల లభ్యమైన పురాతన ఖడ్గాన్ని, రాతి ఫిరంగి గుండును తులసిరెడ్డి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ కొండవీడుకోటను పుస్తకాల్లో తప్ప క్షేత్రస్థాయిలో చూడటం తొలిసారి అన్నారు. అద్దంకి నేల రాజధానిని కొండవీడు కొండలపై గిరిదుర్గంగా చేసుకుని వందేళ్లకు పైగా శతృదుర్భేద్యంగా పాలించారని, కవిత్రయంలో ఎర్రప్రెగడ, కవిసార్వభౌముడు శ్రీనాధుడు, ప్రజాకవి వేమన, పెదకోమటి వేమారెడ్డి వంటి మహాపండితులకు కొండవీడు నిలయమై ఎన్నో గ్రంథాలకు జీవమిచ్చిం దన్నారు. ఘాట్ రోడ్డులు తనకు ఎంతో నచ్చాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యాటకంగా కొండవీడును మరింత అభివృద్ధి చేయాలని కోరారు. ప్రదర్శన శాల వారు 'కొండవీడు' అనే గ్రంథాన్ని తులసిరెడ్డికి బహుకరించారు. కార్యక్రమంలో ప్రదర్శనశాల కన్వీనర్ బొడపాటి అంజిరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం రాధాకష్ణ, యడ్లపాడు, నాదెండ్ల మండలాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు, మ్యూజియం మేనేజర్ నారాయణరెడ్డి, ఉద్యోగులు, కొండవీడుకోట కమిటీ కన్వీనర్ కల్లి శివారెడ్డి ఉన్నారు.

కొండవీడు కోట వివరాలు తెలుసుకుంటున్న తులసిరెడ్డి

విద్యుత్ దుర్వినియోగం

ప్రజాశక్తి - నాదెండ్ల : అధికారుల నిర్లక్ష్యం ఒక్కొక్క గ్రామంలో వచ్చి సుమారు 250 లైట్లు పట్టపగలు వెలుగుతున్నాయి. సాతులూరు బీసీ కాలనీలో రైస్ మిల్లు ఎదురు బజార్లో ఈ పరిస్థితి నెలకొన్నా అధికారులు పట్టించుకోపోవడం నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు విమర్శిస్తున్నారు. నాదెండ్ల మండలం, చందారం, సాతులూరు కనపర్రు గ్రామాల్లో విద్యుత్ దుర్వినియోగం ఆందోళన కలిగిస్తోంది. పట్టపగలు వీధి లైట్లు వెలుగుతూ ఉండటం, ఇది ఒక రోజు రెండు రోజులు కాదు సంవత్సరం పొడుగుతున వెలుగుతుంటాయి. సాతులూరు గ్రామాల్లో ఉదయం నుంచి సాయంత్రం వరకు వీధి లైట్లు ఆన్‌లో ఉంటున్నాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థలో సాంకేతిక లోపాలు, లైట్ల ఆటోమేటిక్ స్విచ్చింగ్ విధానంలో లోపాలు ఈ సమస్యకు కారణంగా ఉండవచ్చని విద్యుత్ శాఖ ఉద్యోగి అనధికారికంగా తెలిపారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

అనుమతులు లేని విత్తనాలు విక్రయిస్తే చర్యలు

విత్తన దుకాణాల్లో తనిఖీలు నిర్వహిస్తున్న శ్రీధర్ రెడ్డి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అనుమతులు లేని విత్తనాలు విక్రయిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి ఇన్చార్జి ఏడిఏ ఎస్.శ్రీధర్ రెడ్డి విత్తన దుకాణదారులను హెచ్చరించారు. సత్తెనపల్లి పట్టణంలోని పలు విత్తన దుకాణాలు, ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయాల్లో శ్రీధర్‌రెడ్డి మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని విత్తన దుకాణ దారులు తప్పకుండా విత్తన ధరల పట్టిక రోజువారి విత్తన నిల్వల వివరాలు ప్రదర్శించాలని సూచించారు. విత్తనాలకు కృత్రి మ కొరత సృష్టించి అధిక ధరలకు అమ్మకూడదన్నారు. ప్రతి రైతు లైసెన్స్ ఉన్న డీలర్ నుండి, విత్తన డీలర్లు అధీకృత కంపెనీ నుండి విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. డీలర్లు రైతులకు అధిక ధరలకు విత్తనాలు అమ్మినా, అనుమతులు లేని విత్తనాలు విక్రయించినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వినుకొండలో తనిఖీలు నిర్వహిస్తున్న రవిబాబు, వరలక్ష్మి

వినుకొండలో...

వినుకొండ పరిధిలోని ట్రాన్స్‌పోర్టు ఆఫీసులను విత్తన షాపులను సహాయ వ్యవసాయ సంచాలకులు వినుకొండ బి.రవిబాబు మండల వ్యవసాయ అధికారి జి.వరలక్ష్మి తనిఖీ ట్రాన్స్‌పోర్టు కార్యాలయానికి అనధికార విత్తన ప్యాకింగ్‌లు వస్తే వ్యవసాయ శాఖకు సమాచారం అందించాలన్నారు. విత్తన షాపుల్లో ఇన్వాయిస్లు, స్టాక్ రిజిస్టర్, బిల్ పుస్తకాలు, విత్తనాలు తనిఖీ చేసి రైతులకు లాట్ నెంబర్, వీధి బిల్లులో రాసి విక్రయించాలని, రైతుల సంతకం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. కల్తీ విత్తనములు, అనధికార నిల్వలు ఉంచినా, ఎమ్మార్పీకి మించి విక్రయించినా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు తనకు కావలసిన విత్తనాలను ఆథరైజ్‌డ్ విత్తన డీలర్ దగ్గర కొనుగోలు చేయాలన్నారు. బిల్లులను, ఖాళీ విత్తన సంచిని భద్రపరుచు కోవాలని తెలియచేయుట జరిగింది. కార్యక్రమంలో విఏ ఏ విఠం రాజు పల్లి నరేంద్ర విఏఏ ఉప్పరపాలెం ఖాదరబాషా పాల్గొన్నారు.

అచ్చంపేటలో...

ఎమ్మార్పీ కంటే అధికదారులకు విత్తనాలను అమ్మకాలు జరిపిన చేసిన రైతులకు బిల్లులు ఇవ్వకపోయినా చర్యలు తీసుకుంటామంటూ క్రోసూరు వ్యవసాయ సంచాలకులు వి.హనుమంతరావు హెచ్చరించారు. మంగళ వారం మండలంలోని వేల్పూరు గ్రామంలో ఉన్న విత్తన దుకాణాలను మండల వ్యవసాయ అధికారి పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు హనుమంతరావు విలేకరుల తో మాట్లాడుతూ విత్తన డీలర్లు ఎంఆర్‌పి కంటే ఎక్కువ ధరకు అమ్మరాదన్నారు. రోజు స్టాక్ బోర్డు అప్డేట్ చేయాలని చెప్పారు. విత్తనాలు సం బంధించిన పేపర్లన్నీ అందుబాటులో ఉంచుకోకపోతే చట్టపరమైన చర్యలు తీసుకో బడతాయన్నారు. డీలర్లు ఎక్కువ ధరకి విత్తనాలు అమ్మిన మండల వ్యవసాయ అధికారికి రైతులు ఫోన్ ద్వారాగాని లేదా ఫిర్యాదు గాని తెలియ పరచ వచ్చు అన్నారు. వారి వెంట వ్యవసాయ సిబ్బంది ఉన్నారు.

పొగాకు నిల్వలను పరిశీలిస్తున్న రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, కరపత్రాలు పంపిణీ చేస్తున్న రైతు సంఘం నాయకులు

జిపిఐ కార్యాలయం వద్ద రేపు పొగాకు రైతుల ధర్నా

ప్రజాశక్తి - కాకుమాను

గుంటూరులోని జి.పి.ఐ.కార్యాలయం వద్ద 5వ తేదీన జరిగే పొగాకు రైతుల ధర్నాని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు కోరారు. ఈ సందర్భంగా మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో రైతు సంఘం నాయకులు కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు, నల్లమోతు రాజేంద్ర, కన్నెగంటి చంద్రరావు పాల్గొన్నారు. రామారావు మాట్లాడుతూ నల్ల బర్లీ పొగాకు వేయమని రైతులను ప్రోత్సహించిన జి.పి.ఐ.కంపెనీతో పాటు ఇతర కంపెనీలు మొహం చాటేశాయని, ఇది చాలా అన్యాయమని అన్నారు.మే 24న ఆరుగురు మంత్రుల కమిటీ చర్చలలో మొదటి రకం 12 వేలు, రెండవ రకం 5వేలు తగ్గకుండా కొంటామని ఒప్పుకుని నేడు మాటమారుస్తున్నారన్నారు. ఇప్పటికే ముగ్గురు రైతులు ఆత్మహత్య లకు పాల్పడగా ఇద్దరు రైతులు చనిపోయారని అన్నారు. అప్పుల వాళ్ళు నిలదీస్తున్నారని వారికి సమాధానం చెప్పలేక రైతుల విలవిల్లాడుతున్నారన్నారు. ఈ పరిస్థితులలో కంపెనీల యాజమాన్యాలను నిలదీసేందుకు జూన్5 వ తేదీన గుంటూరు రింగ్ రోడ్డులో విద్యానగర్ 3వ లైన్‌లో ఉన్న జి.పి.ఐ.కార్యాలయం వద్ద ధర్నా చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ ధర్నాలో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

కౌలురైతులకు రూ.20 వేల అన్నదాత సుఖీభవ ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - కాకుమాను

అన్నదాత సుఖీభవ 20 వేల రూపాయలు ప్రతి కౌలు రైతుకు ఇవ్వాలని కోరుతూ మంగళవారం కాకుమాను తాహిశీల్ధార్ కార్యాలయంలో ఆర్.ఐ. ప్రియదర్శనికి ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్రం లో నూటికి 70 శాతం మంది కౌలు రైతులు సాగు చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం భూ యజమాని సంతకం ఉంటేనే కౌలు రైతు కార్డు ఇవ్వాలనే నిబంధన విధించడంతో అతి కొద్దిమందికి మాత్రమే కౌలు రైతులకు కార్డులు అందాయని అన్నారు. దాంతో

ఆర్.ఐ.కి వినతిపత్రం అందజేస్తున్న కౌలు రౌతు సంఘం నాయకులు

ప్రభుత్వ పథకాలు, బ్యాంకులో పంట రుణాలు అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు.ఆనాడు ప్రతిపక్షంలో ఉన్న నేటి ప్రభుత్వ నాయకులు పాత చట్టాన్నే అమలు చేస్తుందన్నారు. కేంద్రం లో ఉన్న బి.జె.పి. ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించనని ఖరాఖండిగా చెప్పిందన్నారు. దీంతో కేంద్రం ఇచ్చే ఆరు వేల రూపాయలు కౌలు రైతులకు అందడం లేదన్నారు.నేటి ప్రభుత్వం కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ ఇస్తామని ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.ఓసి కౌలు రైతులకు కూడా అన్నదాత సుఖీభవ ఇవ్వాలని కోరారు. భూ యజమాని సంతకం తొలగించి గ్రామ సభల ద్వారా కౌలు రైతులను గుర్తించి కార్డు లు ఇవ్వాలన్నారు. వాస్తవ సాగుదారుల పేరుతోనే ఈ క్రాప్ నమోదు చేయాలని కోరారు. ప్రతి పంటను ఈ క్రాప్ చేయాలన్నారు.కౌలు రైతులు, సాగుదార్లకు పంట రుణాలు రీ షెడ్యూల్ చేసి కొత్తగా పంట రుణాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రామారావు గారితో పాటు నాయకులు నల్లమోతు రాజేంద్ర, దొప్పలపూడి రమేష్ బాబు, జంపని రామారావు పాల్గొన్నారు.

తహశీల్దార్ కె.వి. గోపాలకృష్ణకు వినతి పత్రం సమర్పిస్తున్న సిఐటియు, రైతు సంఘాల నాయకులు

రైతులకు పెట్టుబడి సాయం అందించాలి

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రైతులకు, కౌలు రైతులు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం క్రింద రూ.20 వేలు పెట్టుబడి సాయం అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం తెనాలి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కె.వి.గోపాల కృష్ణకు వినతి పత్రం అందజేశారు. బాబు ప్రసాద్ మాట్లాడుతూ గత ప్రభుత్వం కౌలు రైతులకు చేసిన అన్యాయాన్ని సరిచేసి కౌలు రైతులందరికీ న్యాయం చేస్తామని ప్రభుత్వం చేసిన వాగ్దానం ఈ సంవత్సరం అమలు జరిగేటట్లు లేదని ఆయన పేర్కొన్నారు. రైతులకు సిసిఆర్సి కార్డులు అందకపోవడంతో ప్రభుత్వ రుణాలు దక్కక నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన తహశీల్దార్ గత ఏడాది తెనాలి మండలంలో ఇచ్చిన కౌలు కార్డులకు రెట్టింపు కార్డులు పంపిణి చేసేవిధంగా ఏర్పాటు చేస్తామన్నారని ఆయన పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ జొన్న, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేకపోవటం కారణంగా దళారీలు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ రైతుల్ని దోచుకుం టున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ వలి, మానవ హక్కుల సంఘం జిల్లా నాయకులు నాగరాజు, కౌలు రైతుల నాయకులు వేజెండ్ల తబిత, తెనాలి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రేపు ఎపిజిఇఎ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు

ప్రజాశక్తి - తాడేపల్లి

రేపు జరిగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మూడో కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని ఏపీజీఈఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా పిలుపునిచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం తాలూకా యూనిట్ ఉద్యోగుల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చాంద్ బాషా మాట్లాడుతూ జూన్ 5వ తేదీ చలో విజయవాడ కార్యక్రమాన్ని ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ లందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమస్యల పరిష్కారం కోసం ఆందోళన తప్ప మన మార్గం లేదని, ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. గుంటూరు నగర శాఖ అధ్యక్షులువై నాగేశ్వరరావు ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదరత్తయ్య, మంగళగిరి తాలూకా యూనిట్, మురళి కార్యదర్శి మాధవరావు, సహాఅధ్యక్షులు కోశాధికారి శ్యామ్ యశోదరావు మహిళా ఉద్యోగి సుభాషిణి పాల్గొన్నారు.

తాడేపల్లిలో జరిగే సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యోగులు

ప్రజాశక్తి - కొల్లిపర

కొల్లిపరలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

విజయవాడ 5వ తేదీన జరిగే రాష్ట్రకౌన్సిల్ సమావేశానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి అందరూ హాజరుకావాలని దుగ్గిరాల యూనిట్ అధ్యక్షులు అందె బాలచంద్రమౌళి కోరారు మంగళవారం కొల్లిపర తహసిల్దార్,మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, పంచాయతీ రిజిస్ట్రేషన్ సిబ్బందిని కలసి సమావేశానికి ఆహ్వానించినట్లు తలెఇపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగుంటూరుపూర్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు షేక్ మీరావలి, జాయింట్ సెక్రెటరీ నూకవరపు శ్రీలక్ష్మీ కుమారి, కార్యవర్గసభ్యులు కొల్లిపర మండల సబ్ రిజిస్ట్రార్ ఎం.ఆదినారాయణరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాజేష్, పరిపాలనాధికారి ప్రతాపరెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వంశీకృష్ణ సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జూన్ 5న జరిగే సమావేశమునకు ప్రభుత్వం తరుపున సమావేశానికి హాజరగు ఉద్యోగస్తులందరికీ ప్రత్యేక సెలవు దినం ప్రకటించినందున ఉద్యోగస్తులందరూ తప్పక హాజరు కావాలని తెలిపారు. అనంతరం సమావేశానికి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు.

ఏపీ టైలర్స్ అభివృద్ధి సహకార సమైక్య చైర్మన్‌గా ఆకాశపు స్వామి

ప్రజాశక్తి - మంగళగిరి

బాధ్యతలు చేపడుతున్న ఆకాశపు స్వామి

ఆంధ్రప్రదేశ్ టైలర్స్ అభివృద్ధి సహకార సమైక్య చైర్మన్‌గా ఆకాశపు స్వామి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, అడిషనల్ డైరెక్టర్ కన్నబాబు సమక్షంలో ఆకాశపు బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో టైలర్స్‌ను గుర్తించి ఫెడరేషన్ ఏర్పాటు చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌లకు టైలర్స్ రుణపడి ఉంటారన్నారు. తనకు పదవి రావడానికి సహకరించిన పార్టీ నాయకులకు, టైలర్స్ సోదరులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం అమరావతి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ నాగులు మీరా, జంజనం వెంకట సాంబశివరావు పాల్గొన్నారు.

182వ రోజుకు ఎసిసి కార్మికుల దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

ఎ సి సి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు రావలసిన బకాయిల కోసం చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 182 రోజుకి చేరుకున్నాయి. దీక్షలలో ఏ.విజయశ్రీ, యం. శారద, యూ. రమణమ్మ, డి. సువర్ణకుమారి, యూ. రమణ లు కూర్చున్నారు. దీక్షలను యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వి. దుర్గారావు, బి.సూర్యప్రకాష్, వై. సాంబశివరావు, హగ్గయ్య, యం. గురవయ్య, తుపాకుల. నాగేశ్వరావు, మహిళలు పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న డిపిఓ నాగ సాయి కుమార్

తడి-చెత్త పొడి చెత్తపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రతి ఒక్కరూ తడి పొడి చెత్తపై అవగాహన కలిగి ఉండాలి అని గుంటూరు జిల్లా పంచాయతీ రాజ్ శాఖ అధికారి అన్నారు. అడిషనల్ కమిషనర్ పంచాయతీరాజ్ ఆదేశాల ప్రకారం తుమ్మలపాలెం (సుప్రీమ్ ఎల్‌టిసి) గుంటూరు జిల్లా గ్రామ పంచాయతీ అధికారి బి.వి.నాగసాయి కుమార్ మంగళవారం సందర్శించారు. గ్రామంలోని గృహిణిలకు, షాపు యజమానులకు మరియు గ్రామ ప్రజలకు బిన్ బ్యాగ్ పద్ధతిపై తడి చెత్త పొడి చెత్త వేరు చేస్తూ డబ్బాల్లో మాత్రమే వేయాలని అవగాహన కల్పించారు. రోజు తడి పొడి చెత్త సేకరణ జరుగుతుందా అని అడిగి తెలుసుకున్నారు. క్లాప్ మిత్రాలు వస్తున్నారని డస్ట్ బిన్‌లు 3 ఇచ్చారని, డస్ట్ బిన్‌లోనే చెత్త ఇస్తున్నామని గఅహిణులు చెప్పడం పై డీపీఓ సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం స్వచ్ఛ సంపద కేంద్రాల వద్ద నడప్ లలో వేసే తడి చెత్త గురించి క్లాప్ మిత్రులకు తగిన సూచనలు తెలిపారు. మరియు గ్రామంలో అన్ని తృహాలకు అవగాహన కల్పించవలసినదిగా పంచాయతీ కార్యదర్శి ఖాజా వలికి సూచనలు తెలిపారు. కార్యక్రమంలో డి ఎల్ పి ఓ శ్రీనివాసరావు, జిల్లా రిసోర్స్ పర్సన్ నిరంజన్, అనురాధ, పంచాయతీ కార్యదర్శి, హరిత రాయబారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పిచ్చయ్యకు నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు

కంచర్ల పిచ్చయ్యకు సిపిఎం నివాళులు

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని మాదల గ్రామానికి చెందిన కంచర్ల పిచ్చయ్య(73) అనారోగ్యంతో సోమవారం ఈమని గ్రామంలో మతిచెందారు.ఈ సందర్భంగా ఆయన మతదేహాన్ని సిపిఎం పార్టీ ముప్పాళ్ల మండల కార్యదర్శి గుంటుపల్లి బాలకృష్ణ నాయకులు గారా జాలయ్య, పఠాన్ సైదాఖాన్,గడ్డం రామారావు, గొల్లప్రోలు నాగేశ్వరావు, తోట వెంకటేశ్వర్లు,కంచర్ల నాగేశ్వర రావు అయన మతదేహానికి పార్టీ పతాకాన్ని కప్పి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బాలకృష్ణ మాట్లాడుతూ మాదలలో నివాసం ఉన్నంతకాలం పార్టీ సభ్యుడిగా ఉంటూ సమావేశాలు, కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజానాట్య మండలి కళాకారుడిగా పాటలు పాడేవాడన్నారు.కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

వెన్నుపోటు దినం జగన్ మూర్ఖత్వం

ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి అరాచక పాలన నుండి విముక్తి పొందిన ఆంధ్ర రాష్ట్రానికి జూన్ 4 మరో స్వాతంత్ర దినోత్సవమని ఎమ్మెల్యే చదల వాడ అరవింద బాబు అన్నారు. మంగళవారం నరసరావుపేట పట్టణంలోని టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో చదలవాడ మాట్లాడుతూ బుధవారం వైసిపి నిర్వహించనున్న వెన్నుపోటు దినం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజలు ప్రజా స్వామ్య బద్ధంగా ఇచ్చిన తీర్పును ఎగతాళి చేస్తూ వెన్నుపోటు దినంగా ప్రకటించడం వారి మూర్ఖత్వానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రాభివృద్ధికి, రాష్ట్ర ప్రజలకు, అమరావతికి, పోలవరానికి వెన్నుపోటు పొడిచిన వైసిపికి బాబాయి హత్య, గొడ్డలి పోటు గుర్తు రాలేదా అని ప్రశ్నించారు. నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కోట్లాది రూపాయల మున్సి పాలిటీ నిధులను స్వాహా చేశారన్నారు. నేర చరిత్ర కలిగిన అనేక మంది అక్రమార్కులు అవినీతిపరులు వైసిపిలో ఉన్నారన్నారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న అఖిలపక్ష నాయకులు

ప్రభుత్వ చిన్నపిల్లల ఆస్పత్రి నిర్మించాలని వినతి

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరిపేట పట్టణంలోని రిజిస్టర్ ఆఫీస్ పక్కన ఉన్న పాత ప్రభుత్వాసుపత్రి స్థలంలో ప్రభుత్వ చిన్న పిల్లల ఆస్పత్రి నిర్మించాలని కోరుతూ ఆస్పత్రి సాధన అఖిలపక్ష కమి టీ నాయకులు మంగళవారం శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కమిటీ గౌరవ అధ్యక్షులు టిడిపి సీనియర్ నాయకులు షేక్ జమాల్ బాషా, అధ్యక్షులు చేవూరి కృష్ణమూర్తి, కార్యదర్శి నాయుడు శివ కుమార్, కమిటీ నాయకులు పేలూరి రామారావు, నాగ భైరు రామసుబ్బాయమ్మ, మాదాసు భానుప్రసాద్, రిటైర్డ్ ఎక్సైజ్ సీఐ గోరంట్ల నారాయణ యాదవ్, కొప్పురావురి నాగేశ్వ రరావు, సీనియర్ జర్నలిస్ట్ దారా బుచ్చిబాబు, ఏ వీరాంజనేయులు, బొంతా భగత్ సింగ్ పాల్గొన్నారు.

మలేరియా నివారణపై అవగాహనా ర్యాలీలు

మాట్లాడుతున్న వైద్యాధికారి డాక్టర్ జగన్ నరసింహారెడ్డి

మాచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మండల కేంద్రం రొంపిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న పలు గ్రామాలలో జిల్లా మలేరియా అధికారి రవీంద్ర రత్నాకర్ ఆదేశాల మేరకు దోమలు వ్యాప్తి చెంద కుండా అరికట్టేందుకు మందు పిచికారీ చేపడుతున్నట్లు వైద్యాధికారి డాక్టర్ పి.జగన్ నరసింహారెడ్డి తెలిపారు. రొంపిచర్ల పిహెచ్సి ఆధ్వర్యంలో మూడవ రోజైన మంగళ వారం మలేరియా నివారణా మాసోత్సవాలలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి చెరువుకట్ట సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మానవహారంగా ఏర్పడి గ్రామస్థులకు మలేరియాపై అవగాహన కలిగించారు. డాక్టర్ జగన్ నరసింహారెడ్డి మాట్లాడుతూ మలేరియా ప్రాణాంతక వ్యాధని ప్రతి ఒక్కరూ పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత పాటించి, మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా పారే విధంగా చేయడం ద్వారా మలేరియా నివారించ వచ్చన్నారు. పిహెచ్సి పరిధిలో క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది ప్రజలకు మలేరియా, సీజనల్ వ్యాధుల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. కార్య క్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ ఓ చంద్రశేఖర్, హెల్త్ సూపర్ వైజర్ రామయ్య, హెల్త్ అసిస్టెంట్లు కిరణ్ కుమార్, సురేష్, ఎఎన్ ఎంలు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

మలేరియా మాసోత్సవాలు సందర్భంగా మలేరియా వ్యాధి, దాని కారణాలు, లక్షణాలు, వ్యాప్తి, నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు మంగళవారం డాక్టర్ ద్రాక్షయని ఆధ్వర్యంలో పట్టణంలోని యూపీహెచ్ సి కోర్ట్ బజార్ ప్రాంతంలో మలేరియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ద్రాక్షయని మాట్లాడుతూ సరైన సమయంలో వైద్యం తీసుకోకపోతే మలేరియా ప్రణాంతకంగా మారుతుందని తెలిపారు. దోమ కాటుకు దూరంగా వుండాలని, దోమతెరలను వాడాలని, కార్యక్రమంలో మలేరియా అధికారి లక్ష్మయ్య, శ్రీని వాస రావు, సూపెర్వైజర్ నాగేశ్వరావు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

కుష్టు నివారణకు కృషి : డాక్టర్ దేవసాగర్

ప్రజాశక్తి - నాదెండ్ల

రాష్ట్రంలో కుష్టువ్యాధి నివారణకు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందని వైద్య ఆరోగ్య శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ దేవసాగర్ చెప్పారు. నాదెండ్ల మండలం గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. జాతీయ కుష్టువ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో మాట్లాడుతూ ప్రస్తుతం పీహెచ్సీ పరిధిలో మూడు కుష్టు, నాలుగు టీబీ కేసులున్నాయన్నారు. పల్నాడు జిల్లాలో గతంలో 122 కేసులుండేవని, ప్రస్తుతం 57 యాక్టివ్ కేసులున్నాయన్నారు. ఏప్రియల్, మే నెలల్లో మూడు కేసులు మాత్రమే నమోదయ్యాయన్నారు. వ్యాధి సోకిన వారికి ప్రభుత్వం ఉచితంగా మందులు, నెలకు రూ.500లు అందిస్తున్నట్లు తెలిపారు. 1-5 మచ్చలున్నవారు ఆరు నెలలు మందులు వాడాలని, 5 మచ్చలు పైగా ఉన్నవారు ఏడాది పాటూ ప్రభుత్వం ఉచితంగా అందించే మల్టీడ్రగ్ థెరఫీ మందులు వినియోగించుకున్నట్లయితే పూర్తిగా వ్యాధి నయమౌతుందన్నారు. వ్యాధి లక్షణాలున్న వ్యక్తులు దగ్గర్లో ఉన్న పీహెచ్సీ, ఆశాలు, ఏఎన్ఎంలను సంప్రదించి ఉచిత పరీక్షలు చేయించుకుని, మందులు పొందవచ్చన్నారు. రాష్ట్రంలో కుష్టువ్యాధి కేసులు గణనీయంగా తగ్గాయన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి పాల్గొన్నారు.

ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో యోగాంధ్ర - 2025

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

యోగాంధ్ర - 2025 కార్యక్రమంలో భాగంగా మంగళవారం నరసరావుపేట పట్టణం పెద్ద చెరువు రోడ్డులోని యోగా స్ట్రీట్ లో మంగళవారం పల్నాడు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఆధ్వర్యంలో యోగ అభ్యాసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ కె.మణికంఠ మాట్లాడుతూ యోగాసనాలతో మానవ జీవనాడులు ఉత్తేజమవు తాయని ప్రాణాయామంతో పాటు వివిధ భంగిమల యోగాసనాలు సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇస్తుందన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ యోగాసనాలు అలవర్చుకునే విధంగా యోగా గురువుతో శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత రోజుల్లో మానసిక ప్రశాంతత, పని ఒత్తిడిని జయించేందుకు యోగా సాధన ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగా కార్యక్రమంలో ప్రజలు, యువత పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రేపు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ మహాసభ

ప్రజాశక్తి - నరసరావుపేట టౌన్

విజయవాడ బందర్ రోడ్డులోని ఎస్ఎస్ కన్వెన్షన్లో ఈనెల 5వ తేదీన నిర్వహించే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం మూడవ రాష్ట్ర కౌన్సిల్ మహాసభకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు పెన్షనర్స్ ,ఔట్సోర్సింగ్ , ఎన్.ఎం.ఆర్, పార్ట్ టైం ప్రభుత్వ ఉద్యోగులు హాజరై జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్షులు స్వర్ణ చిన రామిరెడ్డి యూనిట్ కార్యవర్గ సమావేశంలో కోరారు. ఈ మేరకు పత్రిక ప్రకటన విడుదల చేసారు.ఈ మహాసభకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఆహ్వానించామని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఈనెల 5వ తేదీని సమావేశానికి హాజరయ్యే ఉద్యోగులకు ప్రత్యేక సాధారణ సెలవును మంజూరు చేసినట్లు ప్రభుత్వ ఉత్తర్వులు జీవో ఆర్ టి నెంబర్ 1085 2.6.2025 ద్వారా అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. సమావేశానికి హాజరైన ఉద్యోగులు ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలియజేశారు. అన్ని శాఖల నుండి ఉద్యోగులు ఈ సమావేశం హాజరు కావాలని ప్రభుత్వం నుండి మనకు న్యాయబద్ధంగా రావాల్సిన 11వ పిఆర్సి బకాయిలు, సంపాదిత సెలవు ఎన్కాష్మెంట్, డి.ఏ బకాయిలు, పెండింగ్ డిఏలు తదితర అంశాలపై ప్రభుత్వం వారిని సంప్రదిస్తున్నామని త్వరలో ఉద్యోగుల పై సానుకూల నిర్ణయం వస్తుందని ఆశిస్తునట్లు ఈ సందర్భంగా స్వర్ణ చినరామిరెడ్డి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చుక్క వెంకటేశ్వర్లు సంయుక్త కార్యదర్శి షేక్ బాజీ కోశాధికారి పీటర్ డామియన్, నరసరావుపేట తాలూకా అధ్యక్షులు ఎం.ఫ్లోరెన్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దృష్టి మళ్లించేందుకే డ్రామా : ఎమ్మెల్యే కన్నా

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించటానికే జగన్ ముఠా దర్నాల డ్రామా ఆడుతున్నారని సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ విమర్శించారు. సత్తెనపల్లి పట్టణంలోని రఘురాంనగర్లోని ఎమ్మెల్యే కార్యాలయంలో కన్నా లక్ష్మీనారాయణ మంగళవారం మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా తొలి ఏడాదిలోనే 70శాతం హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేసిందని అన్నారు. వెన్ను పోటు గొడ్డలి వేటు పేటెంట్ జగన్ రెడ్డి దే అన్నారు. కాంగ్రెస్ ని అడ్డంపెట్టుకొని రూ. లక్షల కోట్లు దోచుకొని, అదే పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసీపీని స్థాపించాడు. శివకుమార్ స్థాపించిన వైకాపా పార్టీని కబ్జా చేసి ఫాం శివకుమార్కు వెన్నుపోటు పొడిచాడని అన్నారు. బాబాయ్ ని చంపిన కిరాత కుల్ని కాపాడుతూ రక్త సంబంధానికి ఆస్తి కోసం తల్లి, చెల్లిని ఇంటి నుంచి గెంటేసి, కుటుంబ వ్యవస్థకే వెన్నుపోటు పొడిచాడని విమర్శించారు. అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టాం. ఇప్పటికి రూ.1200 కోట్లు ఖరచేసి 20 వేల కి.మీ రోడ్లకు మరమ్మతులు చేశామని తెలిపారు. జగన్ దుష్ప్రచారాలు కూటమి నాయకులు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

ఉపాధ్యాయులకు సలహాలిస్తున్న సుజాత

ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల పట్టణంలోని శ్రీ సత్యసాయి విద్యా విహార్లో మంగళవారం సత్యసాయి స్కూల్స్ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు జరిగాయి. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు సుజాత, గీత ఉపాధ్యాయులకు సలహాలు సూచనలను అందజేశారు. మానవతా విలువలు లేని విద్య ఎడారిలో ఒయాసిస్ వంటిదని సత్య సాయిబాబా వారు అన్నారని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత గురువులపై ఉందన్నారు. కార్యక్రమంలో సాయి ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ అక్కినేని అనిల్, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ జక్కా శ్రీని వాసరావు, పాఠశాల ప్రిన్సిపల్ వై. రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ మధురవాణి పాఠశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ కాలుష్యంపై రేపు అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి - మాచర్ల

అయోషా సుల్తానా

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఈనెల 5వ తేదీ పట్టణంలో ప్లాస్టిక్ కాలుష్యంపై అవగాహన ర్యాలీ చేపట్టనున్నట్లు యూటిఎఫ్ నాయకులు అయోషా సుల్తానా తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం వలన భూమి, నీరు, వాయువును కలుషితం అవుతుందని చెప్పారు. జంతువులు, మొక్కల జీవితాలనుపై తీవ్ర ప్రభావితం చూపుతుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం, పరిశ్రమలు, ప్రజలు కలిసి పని చేయాలని, ప్రజలంతా ర్యాలీలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయోషా సుల్తానా కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - మాచర్ల

33/11కెవి రైట్ కెనాల్ సబ్ స్టేషన్ నుంచి వస్తున్న 11కెవి బాలజీ ఫీడర్లో రెక్టిఫికేషన్ పనులు బుధవారం చేపడుతున్నందున పట్టణంలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ కు అంతరాయం కలుగుతుందని పట్టణ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని వినాయకుని గుట్ట, అజాద్ నగర్, జయంతి నగర్, మున్సిపాలిటి పంప్ హౌజ్ ఏరియాలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదనీ, విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

యోగాను ఒక్కరోజు కాదు.. జీవిత కాలం ఆచరించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

యోగాను జీవితకాలం ఆచరించాలని ఆంధ్రప్రదేశ్ టూరిజం అండ్ కల్చర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్ సూచించారు. యోగాంధ్ర 2025 ప్రధాని నరేంద్ర మోడీ పిలుపులో భాగంగా నెలరోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం గ్రౌండ్‌లో మంగళవారం ఉదయం యోగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అజయ్ జైన్ పాల్గన్నారు. యోగ ఆచరించేందుకు రెండు కోట్ల మందితో రిజిస్ట్రేషన్ చేయించాలని లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే ఒక కోటి 70 లక్షల మంది రిజిస్టర్ అయ్యారని తెలిపారు. ఆరోగ్యం యోగ చేయడం ద్వారా ఆరోగ్యం వరిస్తుందని అన్నారు. 100 పర్యాటక ప్రదేశాల్లో యోగాను ప్రత్యేకంగా చేయిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వెల్నెస్ టూరిజం అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రతి ఏడాది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 28కోట్ల మంది పర్యాటకులు వస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు హెరిటేజ్ రిసార్ట్స్‌ను తీసుకురాబోతున్నారని ఇప్పటికే ఆయా పర్యాటక ప్రాంతాల్లో 12వేల గదులు ఉన్నాయని రాబోయే ఐదేళ్లలో 60వేలకు సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. పుణ్యక్షేత్రమైన మంగళగిరిని పర్యాటకవరంగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. చేనేత వస్త్రాలతో మంగళగిరి ఎంతో ప్రఖ్యాతిగాంచిందని తెలిపారు.

అవగాహన పెంచేందుకే కార్యక్రమాలు.. ఇన్‌చార్జి కలెక్టర్

యోగ పై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకే. ప్రత్యేక శిక్షణ శిబిరాల నిర్వహిస్తున్నట్లు గుంటూరు జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ భార్గవ తేజ్ తెలిపారు. పర్యాటక ప్రాంతాలలో ప్రత్యేకంగా యోగా శిక్షణా తరగతులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, ఆయుష్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారి అనిత, జిల్లా మెడికల్ అధికారి విజయలక్ష్మి, ఏపీ ఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఎంటిఎంసి కమిషనర్ అలీమ్ భాష, అడిషనల్ కమిషనర్ కె.శకుంతల దేవి, డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్, శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఈవో కె.సునీల్ కుమార్, ఎన్డీఏ కూటమి నాయకులు, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న స్పెషల్ షేప్ సెక్రటరీ అజయ్ జైన్, యోగాలో పాల్గొన్న అధికారులు, ప్రజలు

గర్భిణులు, బాలింతలకు 'కిల్కారి' సేవలు

ప్రజాశక్తి - తుళ్లూరు

గర్భిణులు, బాలింతలు, శిశువుల సేవలకు 'కిల్కారి' సేవలు అందుబాటులోకి వచ్చాయని కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు చెప్పారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిల్కారి ప్రోగ్రాంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. కిల్కారి కాల్ సర్వీస్ పై ఆశాలు, ఎఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బందికి అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వం కిల్కారి ప్రోగ్రాం ను గర్భిణి, బాలింతల ప్రయోజనం కోసం ప్రవేశం పెట్టడం జరిగిందని చెప్పారు. కిల్కారి కాల్ ద్వారా తల్లీబిడ్డల ఆరోగ్య సమాచారం అందించబడుతుందని అన్నారు.కిల్కారి కాల్స్ గర్భిణీ 4వ నెల మొదలుకొని పుట్టిన బిడ్డకు సంవత్సరం నిండే వరకు వస్తాయన్నారు. కిల్కారి వాయిస్ కాల్స్ వారానికి ఒకసారి గర్భిణీ, బాలింతల యొక్క మొబైల్స్ కి వస్తాయని చెప్పారు. కిల్కారి సేవలను గర్భిణీలు, బాలింతలు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైద్యాధికారులు డి.శ్రీనివాస్, టి.శివపార్వతి, సిహెచ్ ఓ వెంకట రమణ పాల్గొన్నారు.

'కృత్రిమ మేధ'పై పరిశోధనలకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

నేటి అధునాతన సాంకేతిక యుగంలో సృష్టికి ప్రతి సృష్టి చేశారా అన్నట్లుగా ప్రపంచమంతటా విస్తరిస్తున్నది "కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్). ఈ రంగంపై ఎఎన్‌యులో పరిశోధనలు సాగించిన వివిఐటి కళాశాలలో సహాయ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్న సింహాద్రి మల్లికార్జునరావుకు డాక్టరేట్ ప్రధానం అందజేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో ఎఎన్ యు తాత్కాలిక వీసీ ఆచార్య కంచర్ల గంగాధర్ రావు స్వీయ పర్యవేక్షణలో ఈ పరిశోధన జరిగిందని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సింహాద్రి మల్లికార్జునరావు మాట్లాడుతూ తన పరిశోధనా గ్రంథంలో పలు జాతీయ అంతర్జాతీయ వ్యాసాలు ప్రచురితమైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎఎన్‌యు తాత్కాలిక వీసీ ఆచార్య కంచర్ల గంగాధరరావు, విభాగంలోని బోధన, బోధనేతర సిబ్బంది, వివిఐటి కళాశాల యాజమాన్యం ఆయనను అభినందించారు.

డాక్టరేట్ అందుకున్న సింహాద్రి మల్లికార్జునరావు

కాపు యువజన కన్వీనర్‌గా మనోజ్

ప్రజాశక్తి - పెదకాకాని

గుంటూరు జిల్లా కాపు యువజన కన్వీనర్‌గా తిరుమల శెట్టి మనోజ్ కుమార్ నియమితులైనట్టు మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాపు జేఏసీ చైర్మన్ అమ్మ శ్రీనివాసరావు నాయుడు తనకు నియామక పత్రాన్ని అందజేశారని తెలియజేశారు. గ్రామ మండల స్థాయిలలో కాపుల బలోపేతానికి, ఆర్థిక పరిపుష్టికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు.

నియామక పత్రం అందుకుంటున్న మనోజ్

ఆశా వర్కర్స్ యూనియన్ పిహెచ్‌సి కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - గుంటూరు

ఆశా వర్కర్లు ఐక్యంగా ఉంటూ హక్కుల సాధన కోసం కృషి చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షురాలు జి.రమణ అన్నారు. మంగళవారం పలకలూరు ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఆశా వర్కర్స్ యూనియన్ సమావేశం నిర్వహించి, నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా కె.లక్ష్మి, ఎస్.అంజలి, సహాయ కార్యదర్శిగా తోట అనూష ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమణ మాట్లాడుతూ ఆశా వర్కర్లు 2024 ఎన్నికలకు ముందు పోరాటం చేస్తే గత ప్రభుత్వం కొన్ని హామీలు ఇచ్చిందని, కూటమి ప్రభుత్వం ఆ హామీలకు జీవోలు ఇవ్వకుండా ఆశా వర్కర్లను ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. భవిష్యత్తులో ఇచ్చిన హామీలకు జీవోలు సాధించుకు నేందుకు మరో పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సిఐటియు గుంటూరు నగర (పశ్చిమ) ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్‌లను తెచ్చిందని, ఈ నాలుగు లేబర్ కోడ్‌ల ద్వారా కార్మికులు యజమానులకు బానిసలుగా మారుతారని అన్నారు. ఇప్పటి వరకు ఉన్న చట్టాలను అమలు చేయమని కార్మికులు కోరుతుంటే ఆచట్టాలను నిర్వీర్యం చేసి లేబర్ కోడ్‌లు తీసుకురావడం అన్యాయం అన్నారు. ఈలేబర్ కోడ్‌ల ద్వారా కార్మికులకు యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కూడా లేకుండా చేస్తున్నారని, ఈ లేబర్ కోడ్స్ రద్దుకు వ్యతిరేకంగా జులై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

నూతన కమిటీతో జిల్లా నాయకులు

ట్రాఫిక్ చక్రబంధంలో పొన్నూరు పట్టణం

ప్రజాశక్తి - పొన్నూరు

పొన్నూరు పట్టణం ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకొని సమస్యలతో కొట్టుమిట్టాడుతోంది. గుంటూరు జిల్లా లోనే పొన్నూరు పట్టణం వ్యవసాయానికి, ఆధ్యాత్మిక దేవాలయాలకు, మండల కేంద్రంగా పెట్టింది పేరు. పొన్నూరు పట్టణానికి సుమారు 50 గ్రామాలు కేంద్రంగా చేసుకొని గ్రామాల నుండి అవసరాల రీత్యా రైతులు, ప్రజలు పొన్నూరు పట్టణానికి వచ్చి పోతూ ఉంటారు. సుమారు 60 వేల జనాభా కలిగిన పొన్నూరు పట్టణం గ్రామీణ ప్రాంతాల ప్రజల రాకపోకలతో ఎప్పుడు రద్దీగా ఉంటుంది. దీనికి తోడు ఇటీవల కాలంలో వాహనాల కొనుగోలు అధికం కావడంతో పాటు వారు ట్రాఫిక్ నిబంధనలు సరిగ్గా పాటించకపోవడంతో ఎప్పుడు పడితే అప్పుడు పట్టణంలోకి సరుకుల రవాణా చేసే లారీలు వచ్చిపోతూ ఉండటంతో పొన్నూరు పట్టణం ట్రాఫిక్ చక్రబంధంలో చిక్కుకొని ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పొన్నూరు పట్టణంలోని ఎస్‌పిపి రోడ్డు, షరాఫ్ బజార్, జిబిసి రోడ్డు, ఇటికంపాడు రోడ్డు, రేపల్లె రోడ్డు ఎప్పుడు రద్దీగానే ఉంటాయి. భారీ వాహనాలు వేళ్ళా పాళ్ళ లేకుండా రాకపోకలు సాగించటంతో పాదాచారులతో పాటు వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గతంలో పట్టణ పోలీసులు వ్యాపారస్తులకు ట్రాఫిక్ సమస్యపై అవగాహన కల్పించడం జరిగింది. అయినా నిబంధనలను చిరు వ్యాపారులు తోపుడుబండ్ల వ్యాపారస్తులు పోలీసుల నిబంధనలను పక్కన పెట్టి ప్రజా రవాణాకు తీవ్ర ఆటంకం కలిగిస్తున్నారు. గతంలో జిబిసి రోడ్డులో తీవ్రంగా ఇరుగ్గా ఉన్న రోడ్లను రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా ప్రభుత్వం వ్యాపారస్తుల వద్ద నుండి స్థలాలను కొనుగోలు చేసి బాండ్లు అందించడం ద్వారా రోడ్డు విస్తరణ పనులు చేసినప్పటికీ పట్టణంలోని మరికొన్ని ప్రాంతాలు ఇంకా ఆక్రమణలు తొలగించక పోవడంతో పాటు వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడంతో పొన్నూరు పట్టణానికి పట్టిన ట్రాఫిక్ సమస్య ఓ కొలిక్కి రావటం లేదు. పట్టణ గ్రామీణ ప్రాంతాల ప్రజల రాకపోకలతో ఎప్పుడూ రద్దీగా ఉండే పొన్నూరు పట్టణానికి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు పోలీసులు మునిసిపల్, తదితర అధికారులు కలిసికట్టుగా పనిచేసినప్పుడే సమస్య పరిష్కారం అవుతుంది. ఇప్పటికైనా ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రద్దీగా ఉన్న షరాఫ్ బజార్

ర్యాలీలో పాల్గొన్న వైద్య సిబ్బంది

తుళ్లూరులో మలేరియా వ్యతిరేక ర్యాలీ

ప్రజాశక్తి - తుళ్లూరు

తుళ్లూరులో మంగళవారం మలేరియా వ్యతిరేక ర్యాలీ జరిగింది. జాతీయ మలేరియా మాసోత్సవాలను పురస్కరించుకుని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, ఆశాలు, ఎఎన్ఎంలు ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి టి.శివ పార్వతి మాట్లాడుతూ మలేరియా రహిత సమాజం కోసం జరిగే కఋషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని చెప్పారు. కార్యక్రమంలో సిహెచ్‌వోలు వెంకటరమణ, ఎం ఎస్ ఎం రాణి, సూపర్‌వైజర్లు సుధాకర్, డి.ఎస్.రెడ్డి, కె.నరసింహారావు, హెల్త్ అసిస్టెంట్‌లు ఎస్.కె.కరీమ్, సుధాకర్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఉద్యోగులు

చలో విజయవాడను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తుళ్లూరు

గురువారం జరిగే చలో విజయవాడ కార్యక్రమాన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు జయప్రదం చేయాలని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసే సంఘానికి మద్దతు తెలపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చాంద్ భాషా అధ్యక్షతన ఉద్యోగుల సమావేశం జరిగింది. అనంతరం చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో నగర శాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెదరత్తయ్య, సుబ్బారావు, శ్రీనివాసరెడ్డి, జిల్లా మహిళా విభాగం ఆర్గనైజింగ్ కార్యదర్శి రమణ,మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

డీజీపీకి శుభాకాంక్షలు తెలియజేసిన తిరుమల శెట్టి

డీజీపీ హరీష్ కుమార్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - మంగళగిరి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీగా హరీష్ కుమార్ గుప్తా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు ఆధ్వర్యంలో డిజిపి కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను కలిశారు. పూల బకే అందజేసే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు మొహమాటం అనిల్ బాబు, సోమరాజు సాంబశివరావు, మక్కే మస్తాన్ రావు, రామాంజనేయులు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని వినతి

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

భూ యజమానితో సంబంధం లేకుండా, కౌలు చేసే రైతులందరికీ కౌల్ గుర్తింపు కార్డులు ఇచ్చి, అన్నదాత సుఖీభవ పథకం కింద 20000 కౌలు రైతు ఖాతాలో జమ చేయాలని, ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, ప్రాతూరు గ్రామంలో రైతు, కౌలు రైతు సంఘం నాయకులతో కలిసి గ్రామ సచివాలయ అధికారులకు మంగళవారం వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తాము అధికారంలోకి వస్తే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంతో పాటు అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులతో పాటు కౌలు రైతులకు కూడా నగదు జమ చేస్తామని చెప్పిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం గడుస్తున్న, ఇప్పటికీ ఏ ఒక్క కౌలు రైతు ఖాతాలో 20000 జమ కాలేదని ఆయన విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వాన్ని విమర్శించిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత పాత ప్రభుత్వం అవలంబించిన విధానాలను అవలంబిస్తోందని, ఇది ముమ్మాటికి కౌలు రైతులను మోసం చేయడమేనని ఆయన ఎద్దేవా చేశారు. వర్షాకాలం మొదలై, వ్యవసాయ సీజన్ ప్రారంభమైన, ఇప్పటికి కౌలు రైతులకు నగదు జమ కాలేదని ఆయన అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కౌలు రైతుల ఖాతాలో అన్నదాత సుఖీభవ పథకం కింద 20 వేల రూపాయలను వెంటనే జమ చేయాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ పెట్టుబడి సాయం కింద కౌలు రైతులకు 20 వేల రూపాయలను ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు పల్లె కృష్ణ, రైతు సంఘం తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, బుర్రా రాజు, మరియదాసు, కౌలు రైతులు నామతోటి సాంబశివరావు, పి.సుఖేష్ బాబు, ఎన్ డేవిడ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.హరిబాబు

కర్రసాములో కెఎల్‌పి విద్యార్థుల జయకేతనం

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూలు విద్యార్థులు 5వ అంతర్జాతీయ స్థాయిలో జరిగిన సిలంబం (కర్రసాము) పోటీలలో విజయకేతనం ఎగురవేశారని పాఠశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా విద్యార్థులను అభినందించారు. సెక్రెటరీ మాట్లాడుతూ మే 24-26 వరకూ కోయంబత్తూర్‌లోని ఎస్ఎన్ఎస్ అకాడమీ వారు నిర్వహించిన సిలంబం పోటీల్లో కెఎల్‌పి 5వ తరగతి ఎన్.వసంత బంగారుపతకం, స్పేరింగ్‌లో వెండి పతకం, 6వ తరగతి విద్యార్థి ఎన్.రేవంత్ సింగిల్స్‌లో బంగారు పతకం, స్పేరింగ్‌లో రజతం, 3వ తరగతి విద్యార్థి జె.యుధిష్టర సింగిల్స్‌లో వెండి పతకం, స్పేరింగ్‌లో రజతం, 9వ తరగతి విద్యార్థి కె.తన్మయి సింగిల్స్‌లో వెండి పతకం, స్పేరింగ్‌లో రజతం, 10వ తరగతి విద్యార్థి డి.సూర్య సింగిల్స్ వెండి, స్పేరింగ్‌లో వెండి పతకం సాధించారన్నారు. ఆయా విద్యార్థులను, కర్రసాము శిక్షకులు బి.కాశీనాథ్‌రెడ్డి, బి.వెంకటసాయి సుబ్రహ్మణ్యంను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, ఏఒ వెంకట్రావు, అకడమిక్ కోఆర్డినేటర్ బి.శైలజ విద్యార్థులను అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల సెక్రెటరీ, ప్రిన్సిపాల్

విభజన హామీల అమలులో విఫలం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లా ప్రతినిధి

విభజన చట్టం ప్రకారం కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు ఇవ్వాల్సిన సదుపాయాలు, ప్రాజెక్టులు, హామీల అమలులో కేంద్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరించిందని కాంగ్రెస్ ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.తులసిరెడ్డి ఆరోపించారు. గుంటూరులోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చేయాల్సింది కొండంత.. అమలు చేసింది గోరంత అని వ్యాఖ్యానించారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు రాష్ట్రానికి ద్రోహం చేశారన్నారు. 2014లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఉంటే ప్రత్యేక హోదా, రాష్ట్రానికి ప్రత్యేకంగా ఐదు లక్షల కోట్ల సాయం అందించేవారన్నారు. బిజెపికి భయపడి రాష్ట్రంలోని ప్రాంతీయ పార్టీలు నోరుపెదపడం లేదన్నారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరివి వినయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం పాల్ విజయ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బిళ్ళా సునీల్,ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు కరీం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తులసిరెడ్డి

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో ఉన్నవ విద్యార్థి సత్తా

ఓపెన్ కేటగిరిలో 565 ర్యాంక్, ఈడబ్ల్యూఎస్ విభాగంలో 36 ర్యాంక్

ప్రజాశక్తి - యడ్లపాడు

యడ్లపాడు మండలం ఉన్నవ గ్రామానికి చెందిన పేద రైతు కుటుంబానికి చెందిన పార్థసారథి జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో తన ప్రతిభను చాటాడు. ఓపెన్ కేటగిరీలో 565వ ర్యాంక్, ఈడబ్ల్యూఎస్ విభాగంలో 36వ ర్యాంక్ సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచాడు. తండ్రి కాకుమాను భాస్కరరావు పదేళ్ల క్రితమే అనారోగ్యంతో మృతి చెందగా, తల్లి వెంకట పద్మావతి టైలరింగ్ వృత్తితో కుటుంబాన్ని పోషిస్తూ తన ఇద్దరు పిల్లల విద్యాభవిష్యత్తు కోసం కృషి చేస్తోంది. పార్థసారథి విద్యలో చూపిన ప్రతిభను గుర్తించిన గుంటూరులోని భాష్యం విద్యాసంస్థ యాజమాన్యం ఫీజులో రాయితీ ఇవ్వడంతో అతడి లక్ష్య సాధనకు మద్దతుగా నిలిచారు. మద్రాసు ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ పూర్తి చేసి ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీ అయిన ఎన్ఎంసీలో ఉద్యోగం పొందాలనే లక్ష్యంతో పార్థసారథి ముందుకు సాగుతున్నాడు. గ్రామానికే గౌరవం తీసుకువచ్చిన ఈ యువకుడికి భాష్యం విద్యాసంస్థ యాజమాన్యంతో పాటు పలువురు అభినందనలు తెలిపారు.

అభివృద్ధి పనులకు జిఎంసి స్థాయి సంఘం ఆమోదం

ప్రజాశక్తి - గుంటూరు

గుంటూరు నగరంలో వీధి కుక్కల సంతాన నియంత్రణకు ప్రత్యేకంగా ముగ్గురు వైద్యులను, నలుగురు సహాయకులను, డాగ్ క్యాచర్లను తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకోడానికి, అలాగే నగరంలో సుమారు రూ.51కోట్లతో పలు డివిజన్లలో అభివృద్ధి పనులను నిర్వహించేందుకు గుంటూరు నగరపాలక సంస్థ స్థాయిసంఘం ఆమోదం తెలిపింది. మంగళవారం మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన జిఎంసి స్థాయి సంఘ సమావేశం మేయర్ చాంబర్‌లో నిర్వహించారు. సమావేశంలో నగరంలోని వివిధ డివిజన్లలోని ప్రజా ప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు ప్రతిపాదించిన 143 అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనులను స్థాయి సంఘ సభ్యులు, జిఎంసి విభాగాధిపతులతో చర్చించి ఆమోదం తెలిపారు. మేయర్ మాట్లాడుతూ శివారు ప్రాంతాలు, విలీన గ్రామాలలో రోడ్లు, డ్రైన్లు, వీధి దీపాలు, త్రాగునీటి పైపులైన్లు ఏర్పాటుకు పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపామన్నారు. నాజ్ సెంటర్‌లోని షాపింగ్ కాంప్లెక్స్, స్వామి థియేటర్ వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్, అడవి తక్కెళ్ళపాడులోని షాపింగ్ కాంప్లెక్స్‌లలో లీజు గడువు పూర్తైన షాపులకు నిబంధనల ప్రకారం రెన్యువల్‌ను ఆమోదించడమైనది. వీధికుక్కల బెడద నియంత్రించటానికి వైద్యులను, సిబ్బందిని నియమిస్తున్నట్లు చెప్పారు. సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, కొమ్మినేని కోటేశ్వరరావు, నూకవరపు బాలాజీ, దాసరి లక్ష్మి దుర్గ, ముప్పవరపు భారతి, నగర పాలక సంస్థ ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, సి.ఎం. ఓ.హెచ్ డాక్టర్ అమృతం పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గన్న మేయర్, కమిషనర్, సభ్యులు

వంతెనను పరిశీలిస్తున్న ఇంజనీర్

గుంటూరు ఛానల్ ఆధునీకరణకు రంగం సిద్ధం

ప్రజాశక్తి - పెదకాకాని

గుంటూరు ఛానల్‌ను త్వరలోనే ఆధునీకరిస్తామని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అవినాష్ చెప్పారు. మండల పరిధిలోని గుంటూరు ఛానల్ పలు గ్రామాల్లో నుండి ప్రవహిస్తుంది అయితే పెదకాకాని గొల్లమూడి గ్రామాల మధ్యన వెళ్ళు రహదారిలో సుమారు 60 సంవత్సరాల క్రిందట నిర్మించిన వంతెన శిథిలావస్థకు చేరిందని దానిని వెంటనే పునరుద్ధరించాలని గత నెల 26వ తేదీన గుంటూరు కలెక్టరేట్లో జరిగిన గ్రీవెన్స్ సెల్‌లో కె.వసంతరావు అనే స్థానికుడు ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. స్పందించిన అధికారులు మంగళవారం వచ్చి వంతెనను పరిశీలించారు. వంతెనను పరిశీలించిన అనంతరం అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అవినాష్ మాట్లాడుతూ గుంటూరు ఛానల్‌ను త్వరలోనే ఆధునికరించడం జరుగుతున్నదని ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉన్నదని, ప్రస్తుతం వారం పది రోజుల్లో గుంటూరు ఛానల్ కాలువ కట్ట పొడవున ఎక్కడైతే కట్టలు తెగినవో ఆయా ప్రాంతాల్లో మరమ్మతులు ప్రారంభిస్తామని తెలిపారు.

పీజీ మొదటి సెమిస్టర్ ఫలితాల విడుదల

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధి లోని పీజీ మొదటి సెమిస్టర్ కు చెందిన పలు కోర్సుల పరీక్ష ఫలితాలను మంగళవారం విడుదల చేశారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరీక్షల సర్వ నియంత్రణ అధికారి ఆలపాటి శివ ప్రసాద రావు ఈ ఫలితాల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా సీఈ ఆలపాటి శివప్రసాదరావు మాట్లాడుతూ ఎమ్ఎ ఆర్కియాలజీ, ఎమ్ఎ ఎకనామిక్స్,ఎమ్ ఎ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎమ్ఎ పొలిటికల్ సైన్స్, ఎమ్ఎ హిస్టరీ, ఎమ్ఎ పర్ఫార్మింగ్ ఆర్ట్స్, ఎమ్ఎ డాన్స్, ఎమ్ఎ అప్లయిడ్ లింగిస్టిక్స్, ఎమ్ సి ఏ వంటి పీజీ కోర్సుల ఫలితాలను విడుదల చేసినట్లు తెలిపారు. ఎమ్ఎ కోర్సులతో పాటుగా డిప్లొమో ఇన్ ఫోటోగ్రఫీ ఫలితాలను సైతం వెలువరించామని సీఈ పేర్కొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు పున్ణ మూల్యాంకనం కొరకు జూన్ 10 వరకు దరఖాస్తు చేసుకోవచ్చుని ఆయన తెలిపారు. ఇటీవల జరిగిన పీజీ ఫలితాలను కూడా అతి త్వరలో ప్రకటిస్తామని తెలిపారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న నిర్వాహకులు

విజేతలకు బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి - తెనాలి

చెంచుపేట ఎన్టీఆర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన బ్యాడ్మింటన్ పోటీల విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కోచ్ ఎస్.వినయ్‌కుమార్ మాట్లాడుతూ ఎ బి సి మూడు కేటగిరీలుగా విభజించి బాలబాలికలకు నిర్వహించిన పోటీలలో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. కేటగిరి ఎ బాలికల విభాగంలో విన్నర్స్‌గా నిత్య అండ్ ఉషశ్రీ, రన్నర్స్‌గా దుహిత అండ్ సరస్వతి గెలుపొందారు. అలాగే బాలికల బి-విభాగంలో విన్నర్స్ గా సాత్విక అండ్ రాజ్యలక్ష్మి, రన్నర్స్ గా రమ్య అండ్ తేజ నిలిచారు. బాలుర ఎ విభాగంలో విన్నర్స్‌గా జ్యోతిష్ అండ్ కార్తికేయన్, రన్నర్స్‌గా చరణ్ కిషోర్ అండ్ సత్య, అలాగే బాలుర బి విభాగంలో విన్నర్ గా సాత్విక్ శంకర్ అండ్ జీషన్, రన్నర్స్‌గా బి.కార్తీక్ అండ్ పునీత్ రాజీవ్, బాలుర సి విభాగంలో విన్నర్స్‌గా దర్శిత్ అండ్ ప్రణీత్, రన్నర్స్ గా సందీప్ అండ్ కృష్ణార్జున నిలిచారు. బాలుర సింగిల్స్ విభాగంలో విన్నర్ గా జ్యోతిష్, రన్నర్‌గా చరణ్ కిషోర్ నిలిచారు. విజేతలకు బహుమతి ప్రధానంలో హ్యాండ్ బాల్ కోచ్ నాగరాజు, మాకినేని రవిశంకర్, లోకేష్ ఎస్ బోస్, శ్రీనివాస్, శ్రీ లలిత, సంధ్య, రిఫరీలుగా అనురూప్, విజ్ఞాన్, సాయి చరణ్, శ్రీమన్నారాయణ, మోజస్ వ్యవహరించారు.